నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి: 3 సంచిక: 208 బుధవారం, 20 నవంబర్, 2024 పేజీలు - 4 వెల : 3/-




# ఓరుగల్లు ప్రజల దశ తిరిగినట్టే

- నవంబర్ 19న సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనకు ముందే.
- వరాల జల్లు కురిపించి.. ట్రై సిటీస్ ప్రజలకు శుభవార్త వినిపించింది ప్రభుత్వం
- సర్కార్ రూ.4962.47 కోట్లు మంజూరు
- మునుపెన్నడూ లేని విధంగా..!
- 2041 మాస్టర్ ప్లాన్‌తో వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రచించినట్టు సర్కార్ పేర్కొంది.



# ఇకపై ఉమ్మడి పనిచేయనున్న హైడ్రా, పీసీబీ

- వారికి ఇక చుక్కలే..
- ఈ మేరకు సోమవారం రోజున పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యాలయంలో పీసీబీ సెక్రటరీ రవితో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సమావేశం అయ్యారు




## మహారాష్ట్రలో ఓటమి మోదీకి ముందే తెలిసింది!

- వీలైతే కేంద్ర కమిటీని పంపండి వివరాలన్నీ ఇస్తా: రేవంత్‌రెడ్డి
- కాంగ్రెస్ హామీలపై ఆరోపణలా?
- మావి కచ్చితమైన గ్యారెంటీలు..
- మహారాష్ట్రను విద్రోహాలకు అడ్డాగా మార్చిన మోదీ
- ఎన్నికల ప్రచారంలో రేవంత్



# నిన్ను పర్వతగిరి పంపించే వరకు నిద్రపోను

- స్టేషన్ ఘన్‌పూర్ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి
- ఎప్పటి నుంచో కడియం శ్రీహరి, తాటికొండ రాజయ్య మధ్య రగులుతున్న వివాదం..
- తాటికొండ రాజయ్య సంచలన వ్యాఖ్యలు



ఎప్పటినుంచో హాట్ హాట్‌గా నడుస్తుండగా.. తాజాగా ఘాటు విమర్శలతో మరోసారి వేడి రాజుకుంది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు సిట్టింగ్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ క్రమంలోనే.. కడియం శ్రీహరిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన తాటికొండ రాజయ్య.. తన సవాలును స్వీకరిస్తున్నట్టు చెప్పారు. ధర్మసాగర్ మండలం దేవునూరు గుట్టల్లో అటవీ, రైతుల భూములను ఆక్రమించినట్లు చేస్తున్న ఆరోపణలపై స్పందించిన కడియం శ్రీహరి.. సాక్ష్యాలతో నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేస్తానని.. రాజకీయ సన్యాసం కూడా తీసుకుంటానని చెప్పుకొచ్చారు. అదే సమయంలో.. దళితబంధు పథకంలో వందలాది మంది పేద దళిత బిడ్డలను మోసగించిన విషయాలపై తాను సాక్ష్యాలతో సహా ప్రజలు, మీడియా ముందు నిరూపిస్తానని.. తాటికొండ రాజయ్య రాజకీయాల నుంచి తప్పుకోవాలని సవాల్ విసిరారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో నువ్వైనా ఉండాలి.. నేనైనా ఉండాలని.. నువ్వో నేనో తేల్చుకుందామంటూ కడియం శ్రీహరి ఛాలెంజ్ చేశారు. ఈ ఛాలెంజ్ మీద స్పందించిన తాటికొండ రాజయ్య.. తన సవాలును స్వీకరిస్తున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు.



## మణిపూర్ పరిస్థితే లగచర్లలోనూ

- హక్కుల కోసం 9 నెలలుగా గిరిజనుల పోరాటం
- దమనకాండపై రాహుల్, మోదీ స్పందించాలి
- రూ.60 లక్షలు భూమికి రూ.8 లక్షలైనా ఇవ్వరా?
- రేవంత్ రెడ్డి సోదరుడికి ఏ హోదాతో ప్రోటోకాల్?
- ప్రభుత్వాన్ని అస్థిరపర్చం.. వంతే ఐదేళ్లూ ఉండాలి
- ఆ తర్వాత 15 ఏళ్లు మేమే.. ఢిల్లీలో కేటీఆర్

# హైదరాబాద్ మెట్రోతో రూ.6 వేల కోట్ల నష్టం

- సెకండ్ ఫేజ్‌పై ఎండీ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- హైదరాబాద్ మెట్రో రెండో దశకు రేవంత్ రెడ్డి సర్కార్ వడివడిగా అడుగులు వేస్తోంది.
- డీపీఆర్ ఇప్పటికే సిద్ధం కాగా.. ప్రభుత్వం పరిపాలనా అనుమతులు కూడా ఇచ్చేసింది.
- ఆయా మార్గాల్లో భూసేకరణ కూడా జరుగుతోంది.



- ఈ నేపథ్యంలో రెండో దశపై హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

# ఇబ్రహీంపట్నంలో అఘోరి న్యూసెన్స్

- రోడ్డుపై కారు ఆపేసి లోపలే
- జనాల తీవ్ర ఆగ్రహం




ఇబ్రహీంపట్నంలో అఘోరి హల్‌చల్ చేసింది. మంగళగిరిలో కనిపించిన అఘోరి డిప్యూటీ సీఎ పవన్ కల్యాణ్‌ను కలవాలని పట్టుబట్టి రోడ్డుపై బైఠాయించి హల్ చల్ చేసింది. అతికష్టం మీద ఆమెను అక్కడి నుంచి పోలీసులు పంపించేయగా.. హైదపరాబాద్ విజయవాడ హైవే మీద.. ఇబ్రహీంపట్నం వద్ద కారును రోడ్డుపై నిలిపేసి.. బయటకు రాకుండా కారులోనే పూజలు చేస్తూ న్యూసెన్స్ క్రియేట్ చేసింది. కారు నుంచి బయటకు రావాలని పోలీసులు సూచించినా పట్టించుకోలేదు. దీంతో హైదరాబాద్-విజయవాడ రోడ్డులో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇక.. సహనం కోల్పోయిన ప్రజలు.. అఘోరి కారు అద్దాలపై దాడి చేశారు.

# పవన్ కళ్యాణ్‌పై హైదరాబాద్‌లో కంప్లైంట్

- సీన్‌లోకి సీవీ ఆనంద్
- సర్వత్రా ఉత్కంఠ..!



ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై హైదరాబాద్‌కు చెందిన ఓ ఎంఐఎం నేత పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్, ఓల్డ్ సిటీ వాసులు భారతీయ సంస్కృతిని విమర్శిస్తారంటూ.. అవమానించినందుకు పవన్ కళ్యాణ్‌పై కేసు నమోదు చేయాలంటూ ఎంఐఎం నాయకుడు ట్విట్టర్ వేదిగా కంప్లైంట్ చేశారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్‌ను ట్యాగ్ చేస్తూ.. ఎంఐఎం నేత ముబాషీర్ కంప్లైంట్ చేశారు. ముబాషీర్ చేసిన ఈ కంప్లైంట్‌పై హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ స్పందించారు. ఈ విషయంపై ఎలాంటి చర్యలు తీసుకోవాలని లీగల్ ఒపీనియన్ తీసుకుంటున్నామని సీవీ ఆనంద్ రిప్లై ఇచ్చారు. కాగా.. ఈ ట్వీట్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతూ.. సర్వత్రా చర్చ జరుగుతోంది.అయితే.. ప్రస్తుతం మహారాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో.. ఎన్డీయే కూటమి తరఫున ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రచారంలో పాల్గొన్నారు. నాందేడ్ జిల్లా పాలజ్, దెగ్లూరులో నిర్వహించి బహిరంగ సభల్లో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. లాతూర్‌లో రోడ్ షోలోనూ పవన్ పాల్గొన్నారు.

# మేడ్చల్ పట్టణంలోని కెఎల్ఆర్ వెంచర్ లో ఎడిఫై స్కూల్ ఆఫీస్ ప్రారంభం





మేడ్చల్ వాస్తవ తెలంగాణ సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉండేలా మా స్కూల్ లో మంచి విద్యను బోధించడం జరుగుతుందని ఎడిఫై స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్లు ఎ.కె.అగర్వాల్, సంజయ్ అగర్వల్ లు తెలిపారు. మేడ్చల్ పట్టణంలోని కెఎల్ఆర్ వెంచర్ లో ఎడిఫై స్కూల్ ఆఫీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ మేనేడింగ్ డైరెక్టర్లు మాట్లాడుతూ మేడ్చల్ మండలం ఎల్లంపేట్ లో గల ఎడిఫై స్కూల్ వచ్చే సంవత్సరం జూన్ నుండి క్లాసులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. మా స్కూల్ లో ఇంగ్లీష్ మీడియంతో పాటు తెలుగు మీడియం కూడా ఉందని, దేశంలో 35 స్కూల్స్ ఉ న్నాయని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు స్పోర్ట్స్ అందించడంలో దేశంలోనే ఉత్తమ స్కూల్ గా ఎడిఫై స్కూల్ కు ప్రాధాన్యత ఉందన్నారు. విద్యార్థులకు మంచి విద్యతో పాటు వారి స్కిల్స్, డెవలప్ మెంట్స్ అందించేందుకు మా ఉపాధ్యాయులు శ్రమిస్తూనే ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఫై స్కూల్ డైరెక్టర్ గరు అగర్వాల్, ప్రిన్సిపల్ సత్యకి భెనర్జి, స్థానిక కౌన్సిలర్ దేవ, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెండవ నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో ప్రతిభ చూపిన బుడోకాయ్ విద్యార్థిని ,విద్యార్థులు

**– రెండు విభాగాలలో బంగారు పతకం సాధించిన కట్ట తేజశ్రీ**





కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఐ డి పి ఎల్ లోని ఎన్ ఆర్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో రెండవ నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలను కరాటే లెజెండ్ సుమన్ తల్వార్, ఆర్గనైజర్, ఫౌండర్, డైరెక్టర్ మధు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో కామేశ్వరరావు సమక్షంలో బుడోకాయ్ శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న 9 మంది విద్యార్థిని ,విద్యార్థులు సోమవారం జరిగిన రెండవ నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో 9 మంది బంగారు పతకాలను సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా బుడోకాయ్ మాస్టర్ కామేశ్వరరావు మాట్లాడుతూ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థిని విద్యార్థులలో కట్టా తేజశ్రీ పోటీ చేసిన రెండు విభాగాలలో బంగారు పతకాలను సాధించడం జరిగిందని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు కూడా వారిని ఆదర్శం తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. అదేవిధంగా పిల్లలకు చదువుతోపాటు వారి ఆత్మరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలని అన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క మహిళల చిన్నతనం నుండి పిల్లలకు కరాటే శిక్షణ ఇప్పించాలని అన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు, 1,కట్ట తేజశ్రీ 2,కె. తేజస్వి కుమార్ 3,వందన 4. మోక్షజ్ఞ 5. ప్రవీత్ నాయక్ 6. కె. మోహనాథ్7. జి. జితిన్8. ఎస్. కుషీ రాజ్9. సాహితీ వేదాంష్ పాల్గొన్నారు.

# శివంపేట పాఠశాలలో పొగాకు నియంత్రణ పై అవగాహన సదస్సు



వాస్తవ తెలంగాణ న్యూస్ పుల్కల్ రవికుమార్ రిపోర్టర్ ,. పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని , ప్రతి ఒక్కరూ పొగాకు వాడకంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సూపర్వైజర్ విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా యువకులు, పొగాకు సేవించే వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులైన బీడీ చుట్ట, సిగరెట్, జరదా, తంబాకు, పాన్ మసాలా లాంటి వాటిని ఉపయోగించరాదన్నారు. వీటి వాడకం వల్ల మనుషుల్లో హైపర్ టెన్షన్ నోటి క్యాన్సర్, శ్వాస కోస, గుండె సంబంధిత వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు . బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం సెక్షన్ 4 ప్రకారం నేరమని రూ. 200 జరిమానా విధిస్తారన్నారు. పొగాకు ఉత్పత్తుల పోస్టర్లను అడ్వర్టైజ్ లను వేయడం సెక్షన్ 5 ప్రకారం నేరమని తెలిపారు. ఈ చర్యకు రెండు సంవత్సరాల పాటు జైలు శిక్ష విధిస్తారన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శివంపేట్ పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పొగాకు వాడకానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని అప్పుడే వారి ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ మల్లేశం ఉపాధ్యాయులు రాములు, ఖదీర్. ఇతరు ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థిని తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ పట్టణంలో మాజీ ప్రధాని,భారత రత్న ఇందిరా గాంధీ జయంతి

**– ఘన నివాళులు అర్పించిన మున్సిపల్ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ..!**





మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్: మేడ్చల్ పట్టణంలోని సంతోషిమాత ఆలయం వద్ద గల భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి,భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ దేశం కోసం సర్వస్వం ధారపోసిన మహనీయురాలు అని కొనియాడారు. రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయీకరణ 20 సూత్రాల కార్యక్రమం వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి, పేదల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ మర్రి శ్రీనివాస్ రెడ్డి, కౌడే మహేష్ కురుమ,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు కురుమ, మేడ్చల్ జిల్లా ఎన్ ఎస్ యూ ఐ కార్యదర్శి లవంగు రాకేష్ వంజరి, ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బర్ల సంతోష్ ముదిరాజ్, చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్, నడికొప్పు బాలమల్లేష్ ముదిరాజ్,సుదర్శన్ రెడ్డి,కాలేరు శ్రీకాంత్ వంజరి,రాజశేఖర్ రెడ్డి (బబ్లూ),దుర్గం వెంకటేష్ ముదిరాజ్, ధాత్రిక లింగం వంజరి, రామన్నగారి సంతోష్ గౌడ్, పోచయ్య,వరదా రెడ్డి, పాషా చంద్రయ్య గౌడ్,ప్రకాష్ రెడ్డి మేడ్చల్ మున్సిపాలిటీ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినా చైర్మన్ చంద్రారెడ్డి...



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ 17.11.2024 మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెం.14 లోని వివిద కాలనీ లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.21.00 లక్షలతో సి సి రోడ్డు నిర్మాణానికి మున్సిపాలిటీ చైర్ పర్సన్ కౌకుట్ల చంద్రా రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ బిజ్జ శ్రీను గౌడ్ మరియు కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

# ఈ రోజు ఈ ప్రాంతాలలో కరెంట్ కూ కోతాలు....



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ 20.11.2024 ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 16:30 గంటల వరకు ఫీడర్ నిర్వహణ పని మరియు 33/11 కేవీ ర్క్రిపురం సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కేవీ బాబు రెడ్డి నగర్ ఫీడర్‌పై చెట్ల కొమ్మలు కత్తిరించడం వలన కరెంట్ సరఫరా నిలుపుదల చెసే ప్రభావిత ప్రాంతాలు:- శిల్పా నగర్, మోడీ అపార్ట్‌మెంట్, లావణ్య ఎన్‌క్లేవ్, ప్రగతి ఎన్‌క్లేవ్, చక్రదార ఎన్‌క్లేవ్, బాబు రెడ్డి కాలనీ, లోటస్ కాలనీ, వికాస్ నగర్ %డ% లక్ష్మి నగర్ లలో కరెంట్ కూ అంతరాయం కలుగుతుంది అని విద్యుత్ శాఖకు సహకరించలని .ఎ. రాజేంద్ర ప్రసాద్ అసిస్టెంట్ ఇంజనీర్ టిజిఎస్పిడిసిఎల్ నాగారం సంబంధిత అధికారులు తెలిపారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో టైలరింగ్ నేర్చుకునే మహిళలకు సర్టిఫికెట్



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు:విశ్వహిందూ పరిషత్ విశ్వహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో టైలరింగ్ నేర్చుకునే మహిళలకు సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది అలాగే టైలరింగ్ నేర్చుకునే కొత్త బ్యాచి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం విశ్వహిందూ పరిషత్ భవనం శారద నగర్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సంఘటన మంత్రి గుమ్ముల సత్యం జి మరియు విశ్వహిందూపరిషత్ విభాగ్ కార్యదర్శి అయోధ్య రవన్న మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఉన్నత స్థానంలో ఉన్నారని ఆ విధంగానే మహిళలు అన్ని రంగాల్లో రాణించుకుంటూ ఎవరిమీద ఆధారపడకుండా వారికి వారే స్వయం ఉపాధితో మెలగాలని సమాజంలో మహిళల పాత్ర ముఖ్యమైందని ఒక ఝాన్సీ లక్ష్మీబాయి వీర వనిత లాగా వసావత్ర సమరయోగంలో ఏ విధంగా పాల్గొందో ఈరోజు లోమహిళలు కూడా ఆ విధంగా ఉండాలని కొనియాడారు ఈ కార్యక్రమంలోనగర కార్యదర్శి మ్యాడగోని రవీందర్ సహ కార్యదర్శి ఆరెల్లిజలంధర్ గోటికారి శ్రీనివాస్ అరవింద్ చక్రపాణి కార్తీక్ విశ్వహిత సేవా ట్రస్ట్ శిక్షకురాలు ఆరెల్లి మమత భవాని లలిత రజిత స్వప్న శ్వేత సేవా ట్రస్ట్ బాధ్యులు మరియు విశ్వహిందూ పరిషత్ బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీశైలం కార్తీక మాస మహోత్సవంలో నృత్య కళాకారిణిల ప్రదర్శన




రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు:పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పరుశురాం నగర్ కు చెందిన సల్లం హానిక, ఎల్బీనగర్ కు చెందిన మామిడి వైష్ణవి గాంధీనగర్ కు చెందిన ఇంజంపురి వామిక శ్రీశైలం లో కార్తీక మాస సందర్భంగా అక్కడ నృత్య మహోత్సవాలు నిర్వహించారు ఆ నృత్య కార్యక్రమంలో నృత్య కళాకారిణి అద్భుత ప్రదర్శన చేసి పలువురి మన్ననలు పొందారు.

చిన్న వయసులోనే వీరు ఇరువురు అద్భుత నృత్య ప్రదర్శన చేపట్టారు శ్రీశైలం ఆలయ చైర్మన్ శివారెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు కాగా వీరి ఇరువురికి పత్రం రావడానికి కృషి చేసిన గురువు గుమ్మడి ఉజ్వల ను నృత్య కళాకారిణీలు సల్లం హనిక,మామిడి వైష్ణవి ల ను తల్లిదండ్రులు మరియు సీనియర్ జర్నలిస్ట్ నగేష్ గౌడ్ పలువురు అభినందించారు కుటుంబ సభ్యులు సంబరపడ్డారు.

# దేశానికి ప్రధానిగా ఎనలేని సేవలు చేసిన ఉక్కు మహిళా ఇందిరాగాంధీ



కూకట్ పల్లీ నవంబర్ 19 (వాస్తవ తెలంగాణ ) ప్రజల హృదయాల్లో ఇందిరమ్మ రాజ్యంతో చెరగని ముద్ర వేసిన ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన మాజీ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరాగాంధీ 107వ జయంతి సందర్భంగా నెక్లెస్ రోడ్ లో ఇందిరాగాంధీ విగ్రహానికి, గాంధీ భవన్ లో ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు శ్రీ టి. కుమార్ రావు, డా. సత్యం శ్రీరంగం, రఘువీరా రెడ్డి, చరణ్ కౌశిక్ యాదవ్, లింగం యాదవ్, శ్రీకాంత్ యాదవ్ అధికార ప్రతినిధులు, ప్రధాన కార్యదర్శులు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రి, 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, మళ్ళీ 1980 లో ప్రధాన మంత్రిగా పనిచేసి ఐరన్ లేడీ అఫ్ ఇండియాగా పిలువబడిన ప్రజా నాయకురాలు ఇందిరా గాంధీ అని అన్నారు. గరీబీ హటావో నినాదంతో నలభై మూడు రోజులపాటు దేశమంతటా పర్యటిస్తూ 300సభలు, 36వేల మైళ్లు పర్యటన చేసి ప్రజల దృష్టిలో గొప్ప నాయకురాలుగా పేరు సంపాదించుకుందన్నారు. పాకిస్తాన్ తో యుద్ధ సమయంలోను, అణు పరీక్షల సమయంలోను, బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దుతో పాటు పలు సంస్కరణల అమలులో ఇందిరాగాంధీ ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని అన్నారు. భారతదేశంలో పంచవర్ష ప్రణాళికలతో దేశాన్నిఅభివృద్ధి చేయాలని తమ తండ్రి ఆంకాక్షమేరకు పేదరిక నిర్మూలన కోసం 20 సూత్రాల పథకాన్నిప్రవేశ పెట్టి ఆర్థిక పరిస్థితి చక్క పెట్టారు. అనేక పథకాల ద్వారా ప్రజా సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించుకుని దేశ ప్రజల కోసం స్వపరిపాలన అందించిన గొప్ప నేత అని అన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఏస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎమ్మెల్యే





కూకట్ పల్లీ నవంబర్ 19(వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లీ / శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ఆల్విన్ కాలనీ డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రవల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం లో ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవర కృష్ణారావు మాట్లాడుతూ రాజకీయ నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ఈ నియోజకవర్గం నుండి మొదలైందని కౌన్సిలర్ గా గెలుపొంది వైస్ చైర్మన్ గా ఎన్నో అభివృధి పనులు చేసానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా కెసిఆర్ ని బిఆర్ఎస్ పార్టీని తిట్టడమే లక్ష్యంగా పనిచేస్తుదన్నారు. శేర్లింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీలో నాయకులు చేరారు తప్ప కార్యకర్తలందరూ బిఆర్ఎస్ పార్టీ లోనే ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి ఆపద వచ్చినా తాను అండగా ఉంటామని ఎమ్మెల్యే మాధవరం అన్నారు. శంభిపూరి రాజు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 100 శాతం విజయాలు సాధించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవ సభ కాదు సంవత్సరికం జరుపుకుంటున్నారని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఎద్దేవ చేశారు. ఏం సాధించారని ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నారని రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు నాయకునికి మంచి రోజులు వస్తాయని, పార్టీ కోసం పనిచేసిన నాయకులను ఖచ్చితం న్యాయం జరుగుతుందని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రోజా రంగారావు , జూపల్లి సత్యనారాయణ, కే.జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు,సంతోష్ రావు, రాములు గౌడ్, కర్ణాటక రాజు, సమాద్,ఖాజా,జగదీష్,సాయి గౌడ్, మనీష్ గౌడ్, మహేష్, నాగేశ్వరరావు, మాచర్ల భద్రయ్య, ఏడుపాయల శ్రీను, శంకర్, లక్ష్మణ్, అడ్వకేట్ శ్రీనివాస్, రామస్వామి , పాండు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వేతో అందరికీ సమన్యాయం :తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్...



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వేతో అందరికీ సమన్యాయం జరుగుతుందని చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ దంపతుల తో పంచాయతీ సెక్రెటరీ రాధిక వివరాలు అడగగా సమగ్ర సర్వేలో పాల్గొని వివరాలు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు మాట్లాడుతూ మంగళవారం ఉదయం చంధాయిపేట గ్రామంలో ఇంటింటి సమగ్ర సర్వే లో బాగంగా చేపట్టిన సర్వే ద్వార బీసీ కుల గణనతోనే సాధికారత సాధ్యం అయ్యి బీసీలకు రిజర్వేషన్లు అమలు, చట్ట సభల్లో సముచిత స్థానం కల్పించేందుకు సరళీకృతం అవుతుందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా బీసీ లు న్యాయం చేయాలని పోరాటాలు చేసిన ఫలితం లేకుండా పోయింది అని అన్నారు. నేడు సిఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం మంచి జరగబోతుంది అని వారు పేర్కొన్నారు.

# పేదరిక నిర్మూలన చేసిన నాయకురాలు ఇందిరా గాంధీ



కూకట్ పల్లీ నవంబర్ 19(వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి నియోజకవర్గంలోని కే.పి.హెచ్.బి. కాలనీ లోని మలేషియన్ టౌన్షిప్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ఘనత మాజీ ప్రధానమంత్రి భారతరత్న ఇందిరాగాంధీ ది అన్నారు. దేశంలో మరే ప్రధాని చేపట్టని విధంగా ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయ కరణ, రాజభరణాల రద్దు ఇలాంటి పథకాలతో పాటు గరీబి హటావో పేరుతో నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ ని ఈ తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ సూచించారు. ఆదర్శంగా పరిపాలించిన తీరుతో పాటు దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో.... కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఏఎంసీ మెంబర్ ఫణీంద్ర కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు, మేకలు మైకల్, లక్ష్మీనారాయణ, పొడుగు అప్పారావు, రంగస్వామి, డివిజన్ అధ్యక్షురాలు పొన్నం రజిత, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రేష్మ,గిరి నాయుడు,శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, బాబురావు, నితీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నదీమతల్లికి మహా హారతి కార్యక్రమం



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు:వైభవోపేతంగా గోదావరి హారతి. మంథని పట్టణంలోని గౌతమేశ్వర స్వామి సన్నిధిలోని గోదావరి తీరాన సాయంత్రం వేళల మొదలుకొని రాత్రి వరకు గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నదీమతల్లికి మహా హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ భారతీయ సాంస్కృతిక జీవన విధానంలో నదీమ తల్లుల పూజా పద్ధతి ఒక భాగం అని భారతీయ సనాతన ధర్మంతో కూడిన వైభవోపేతమైన ధార్మిక కార్యక్రమం అని హైందవ ధర్మ పటిష్టతకు ఐక్యతకు వేద కాలం నుండి ఈ పరంపర కొనసాగుతూ వస్తుందని దురదృష్టవశాత్తు మత చాందసవాదులైన బాబర్, అక్బర్, హుమాయిన్, ఔరంగాజేబ్, తుగ్లక్ వంటి దుర్మార్గులు దేవాలయాల ధ్వంసం తో పాటు ఈ దేశ సంస్కృతిని సాంప్రదాయాలను విచ్ఛిన్నం చేశారని అన్నారు. తెలంగాణలో నదిహారతులను 2012 వ సంవత్సరంలో ధర్మపురి కేంద్రంగా ప్రారంభించి ప్రస్తుతం నిజామాబాద్ లోని కంద కుర్తి నుంచి భద్రాచలం వరకు కార్తీక మాసంలో నది తీరాన పుణ్యస్థలాలు చారిత్రక స్థలాలలో 76 చోట్ల నది హారతుల కార్యక్రమం గోదావరి హారతి ఉత్సవ సమితి నిర్వహిస్తుందని అన్నారు. సాయి రెడ్డి స్వామి జీ మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపారాధన పరమ పవిత్ర మైనదని అందులో నదిలో దీపాలు వదలడం వలన మహిళల సౌభాగ్యం శతవసంతాలు విలసిల్లుతుందనీ, పరమ పవిత్రమైన గంగా నది తర్వాత అంతటి విశిష్టత సంతరించుకున్నది గోదావరి నది అని గత జన్మల పుణ్యఫలమే గోదావరి తీరాన నివసిస్తున్నామని పవిత్ర నదిని కలుషితం చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని తెలియజేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమాదేవి మాట్లాడుతూ మంథనిగా పిలవబడుతున్న ఒకప్పటి మంత్రపురి క్షేత్రమని వేదాలు విలసిల్లిన ప్రాంతమని నది హారతుల కార్యక్రమం 13 సంవత్సరాలుగా గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ముందుగా నది పూజ లో భాగంగా గోదావరి అమ్మవారికి చీర సారె గాజులు పసుపు కుంకుమ కొత్త శ్రీనివాస్ గుప్త దంపతులు సమర్పించారు అవధానుల శ్రీకాంత్ శర్మ వేద మంత్రోచ్ఛరణల మధ్య గోదావరి నది మతల్లికి నక్షత్ర హారతి, కర్పూర హారతి, ఏక హారతి, ధూప హారతి ఇవ్వడం జరిగింది. సాయంత్రం నుండి రాత్రి వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు గర్రెపల్లి వెంకన్న ఉత్సవ సమితి సభ్యులు మేడగోని రాజమౌళి గౌడ్ ఆకుల సాగర్ ,రామడుగు మారుతి ,బోగోజుశ్రీనివాస్, బోయిని నారాయణ సబ్బని సంతోష్ , వేముల లక్ష్మి, రేపాల ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పెండ్లి ఇంట్లో భారీ చోరీ



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ రెండు రోజుల్లో పెళ్లి జరిగే ఇంట్లో భారీ ఎత్తున బంగారం, నగదు చోరీ అయిన సంఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సుమారు 2 కేజీల బంగారు అభరణాలు, 80తులాల వెండి పళ్ళెం, రూ.2.50 లక్షల నగదు చోరీ చేశారు. ఈ విషయం గమనించిన పెళ్లి వారు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో శంకర్పల్లి పోలీసులు రంగస్థలంకి చేరుకొని ఈ విషయం తెలుసుకున్న నార్సింగ్ ఏసిపి అలాగే ట్రాఫిక్ ఏసిపి సంఘటనకు చేరుకొని విచారణ చేపట్టారని బాధితులు తెలిపారు. దీని విలువ సుమారు కోటి యాభై లక్షలు ఉంటుందని బాధితులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... శంకర్ పల్లి మున్సిపల్ కౌన్సిలర్ పార్శి రాధా బాలకృష్ణ తన కూతురు వివాహం ఈనెల 20న ఉంది. ఇటీవల కొనుగోలు చేసిన పాత బంగారం అంతా ఇంట్లోనే బీరువాలో భద్రపరిచారు. ఆదివారం రోజు పెళ్లి సంబరాలలో భాగంగా హల్దీ కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం మెహందీ కార్యక్రమం సైతం పూర్తి చేసుకుని మహిళలు రాత్రి ఒంటిపై ఉన్న నగలు పెట్టేందుకు అల్మారాను తెరిచారు. దీంతో అల్మారాలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలు కనిపించక పోవడంతో వారు లబోదిబోమంటూ రోదించారు. పెద్ద ఎత్తున బంగారం చోరీ అయిందని తెలియడంతో బంగారు వెండి ఆభరణాల కోసం ఇంట్లో పూర్తిగా వెతికారు. ఎక్కడా నగలు కనిపించక పోయే సరికి చేసేది లేక అర్ధరాత్రి 12.30లకు శంకర్ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే నార్సింగి ఏసీపీ రమణగౌడ్, శంకర్ పల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్, నార్సిగి సీఐ హరిప్రసాద్ రెడ్డి, శంకర్ పల్లి ఎస్సై సత్యనారాయణ లు సంఘటన స్థలానికి చేరుకున్నారు. దొంగతనం జరిగిన బీరువాను పరిశీలించారు. తాళం చెవులు దాచిన డ్రాను అడిగి తెలుసుకున్నారు. బయటి వారితో పాటుగా బంధువులు ఎంత మంది వచ్చారు. నగలు పెట్టిన గదిలోనికి ఎవరెవరు వెళ్లారనే విషయాలను ఆరాతీశారు. క్లూస్ టీంను రప్పించి వేలిముద్రను సేకరించారు. బయటి వారితో పాటుగా బంధువులు ఎంత మంది వచ్చారు. నగలు పెట్టిన గదిలోనికి ఎవరెవరు వెళ్లారనే విషయాలను ఆరాతీశారు. ఇంటి యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు...

# రోడ్లపై దాన్యం ఆరబోతతో ప్రాణాలు పోతున్న పట్టించుకోరా...


**- నియంత్రించడంలో అధికారుల విఫలం...**



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : రోడ్డుపై వరి ధాన్యాలు పోసి ప్రమాదాలకు కారణం అవుతున్నారు అని ఎన్ని సార్లు అవగాహన కల్పించిన పట్టించుకోకపోవడం పై తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం దండుపల్లి వద్ద ఏర్పాటు చేసిన పిఎసిఎస్ అధ్వర్యంలో రోడ్డుపై పోసిన ధాన్యాలను ఆయన సిఐ రంగా కృష్ణ, ఎస్ఐ సుభాష్ గౌడ్ తో కలిసి సందర్శించారు.ఈ సంధర్భంగా డీఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం జరిగే ప్రమాదాలకు కారణం అవుతున్న రోడ్లపై వరి ధాన్యం కుప్పలు వెంటనే తొలగించాలని ఫ్యాక్స్ చైర్మన్ వెంట్టు బాలకృష్ణ రెడ్డి కి సూచించారు.అనంతరం అక్కడ ఉన్న రైతులకు అవగాహన కల్పించారు.రోడ్డు పై ధాన్యాలు పొయడంతో చాలా మంది చనిపోతున్నారు అని అన్నారు.మానవత్వం తోటి ప్రజలు రైతులు ఆలోచించి పొలాల్లో కల్లాలు ఏర్పాటు చేసుకొని ధాన్యం ఎండబెట్టుకోవాలి అని సూచించారు. దండుపల్లి రోడ్డు పై పోసిన ధాన్యం కుప్పలు వెంటనే తొలగించి రైస్ మిల్లర్లకు తరలించాలి సూచించారు. అందుకు తగ్గట్టు ధాన్యం తరలించడానికి ఎప్పటికప్పుడు వాహనాలను అందుబాటులో ఉంచి తరలించేలా ఏర్పాటు చేస్తామని ఫ్యాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి తెలిపారు , సీఐ రంగా కృష్ణ ఎస్ఐ సుభాష్ గౌడ్, నరేందర్ పాల్గొన్నారు.

# కెనరా బ్యాంక్ సహకారంతో విద్యార్థినులకు తోడ్పాటు

**- ఎన్ శంకర్ మండల విద్యాధికారి,**



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో తేదీ:01. 11 2024 న నూతనంగా ప్రారంభించబడిన కెనరా బ్యాంక్ వారు, కెనరా బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత సదాశివపేట పాఠశాలలో 250 మంది బాలికలకు నోటుబుక్కులు, పెన్నులు(కిట్ ) మరియు పరీక్ష ప్యాడ్ అందించినారు. విద్యార్థులందరికీ జీరో బ్యాలెన్స్ అకౌంట్ ను ఇస్తామని బ్యాంకు మేనేజర్ బిప్లబ్ తెలియజేశారు. విద్యాభివృద్ధికి సహకరించిన బ్యాంక్ యంజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందని , సదాశివపేట్ మండల కేంద్రంలో కెనరా బ్యాంక్ ను స్థాపించడం సంతోషకరమని, బ్యాంకు అభివృద్ధికై సహకరిస్తామని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కెనరా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ అన్ని రకాల లోన్లను, పొదుపు ఖాతాలకు సౌకర్యం ఉంటుందని అసిస్టెంట్ మేనేజర్ రాజారాం తెలిపారు.ప్రత్యేక ఆహ్వానితులుగా లీడ్ బ్యాంకు డివిజనల్ మేనేజర్ గోపాల్ రెడ్డి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పొదుపును అలవాటు చేసుకోవాలని,విద్యార్థినిలకు సుకన్య యోజన పొదుపు పథకం చాలా మంచిదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ హెచ్.ఎం జయసుధ మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# మురుగు పోయేదేప్పుడు నడక సాగేదేన్నడు



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : గ్రామాలలో సర్పంచ్ ల పదవి కాలం ముగిసి ప్రత్యేక అధికారుల పాలన మొదలైన రోజు నుండి గ్రామాలలో పారిశుధ్యం పడకేసింది పలు గ్రామాలలో మురుగు నీరు రహదారుల వెంట పారుతున్నా ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోకపోవడం విడ్డురంగా ఉంది. మనోహరాబాద్ మండలం లోని పర్కిబండ గ్రామంలో పంచాయతి సమీపంలో సంవత్సరాలుగా మురుగు నీరు రోడ్డు పై పారుతున్నా శాశ్వత పరిష్కారం చూపకపోవడం తో గ్రామంలోకి,గౌతోజిగూడ గ్రామానికి ఇదే దారి గుండా మురుగు పోయేదేప్పుడు నడక సాగేదేన్నడు అనే చందంగా ఉంది.గ్రామాల లో నుండి నిత్యం పాఠశాలకు, కళాశాలలకు, పనులకు వెళ్లే విద్యార్థులు, ప్రజలు మురుగు నుండే నడక సాగిస్తున్నారు. అదేవిధంగా గ్రామం లో శుభాకార్యాల సమయంలో గ్రామదేవతలకు మొక్కలు చెల్లించుకోవడానికి నిత్యం వెళ్తూ ఉంటారు.చౌరస్తా నుండి గ్రామంలోకి వెళ్లేదారిలో మురుగు పారుతున్నా విషయం లో గ్రామ ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్న నాయబ్ తహసీల్దార్ అయినా చొరవ తీసుకుని సమస్య ను పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సంగారెడ్డి పట్టణ సిఐ గా రమేష్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... సంగారెడ్డి పట్టణ సిఐ గా రమేష్ ను అన్నయ్య మిస్ మల్టీ జోన్-ఐజి సత్యనారాయణ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ సిఐగా పనిచేస్తున్న భాస్కర్ ను హైదరాబాద్ బదిలీ చేశారు. హైదరాబాద్ నుంచి వచ్చినా రమేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన సీఐ ని స్టేషన్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. సంగారెడ్డి వచ్చిన నేను నా యొక్క పదవీ బాధ్యతలను సక్రమంగా పనిచేసి చూపిస్తానని సిఐ రమేష్ ఉద్యోగ నిమిత్తం ఎక్కడ బదిలీ చేసినా తమ విధులు నిర్వహించే సిందేనని ఆయన తెలిపారు. ఇలాంటి అప్పుడు ఎక్కడ బదిలీ అయినా సిఐ బాధ్యతలు నా విధి నిర్వహణ నేను సరిగ్గా పని చేస్తానని ఆయన పటం సీఐగా బాధ్యతలు స్వీకరించారు.



# సంగారెడ్డిలో ఏబీవీపీ ఆధ్వర్యంలో లక్ష్మీబాయి జయంతి వేడుకలు.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... ఏబీవీపీ ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని భవన లో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కన్వీనర్ ఆకాష్ మాట్లాడుతూ లక్ష్మీబాయి స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని తెలిపారు. ఝాన్సీ లక్ష్మీబాయి చేసి వంటి సాహసాలు ఆమె స్ఫూర్తి ప్రతి ఒక్క విద్యార్థులు నేర్చుకోవాలని ఏబీవీపీ కన్వీనర్ ఆకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజు, నగర కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు.

# రోడ్లపై దాన్యం ఆరబోతతో ప్రాణాలు పోతున్న పట్టించుకోరా : డీఎస్పీ వెంకట్ రెడ్డి

**- వారి ధాన్యం కుప్పలతో జరిగే ప్రమాదాలు పై రైతులకు అవగాహన...**



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : రోడ్డుపై వరి ధాన్యాలు పోసి ప్రమాదాలకు కారణం అవుతున్నారు అని ఎన్ని సార్లు అవగాహన కల్పించిన పట్టించుకోకపోవడం పై తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం దండుపల్లి వద్ద ఏర్పాటు చేసిన పిఎసిఎస్ అధ్వర్యంలో రోడ్డుపై పోసిన ధాన్యాలను ఆయన సిఐ రంగా కృష్ణ, ఎస్ఐ సుభాష్ గౌడ్ తో కలిసి సందర్శించారు.ఈ సంధర్భంగా డీఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం జరిగే ప్రమాదాలకు కారణం అవుతున్న రోడ్లపై వరి ధాన్యం కుప్పలు వెంటనే తొలగించాలని ఫ్యాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి కి సూచించారు.అనంతరం అక్కడ ఉన్న రైతులకు అవగాహన కల్పించారు.రోడ్డు పై ధాన్యాలు పొయడంతో చాలా మంది చనిపోతున్నారు అని అన్నారు.మానవత్వం తోటి ప్రజలు రైతులు ఆలోచించి పొలాల్లో కల్లాలు ఏర్పాటు చేసుకొని ధాన్యం ఎండబెట్టుకోవాలి అని సూచించారు. దండుపల్లి రోడ్డు పై పోసిన ధాన్యం కుప్పలు వెంటనే తొలగించి రైస్ మిల్లర్లకు తరలించాలి సూచించారు. అందుకు తగ్గట్టు ధాన్యం తరలించడానికి ఎప్పటికప్పుడు వాహనాలను అందుబాటులో ఉంచి తరలించేలా ఏర్పాటు చేస్తామని ఫ్యాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి తెలిపారు , సీఐ రంగా కృష్ణ ఎస్ఐ సుభాష్ గౌడ్, నరేందర్ పాల్గొన్నారు.

# గోదావరిఖని చౌరస్తాలో క్వాటర్ల కూల్చివేతన నిలిపివేయాలి



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు:మంగళవారం రోజు గోదావరిఖని హెచ్ఎంఎస్ కార్యాలయంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం జరిగింది.ఈ యొక్క సమావేశంలో హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ,తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కామరగట్టయ్య ఏఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు జి రాములు మాట్లాడుతూ గోదావరిఖనిలో అభివృద్ధి పేరిట రోడ్ల వెడల్పు కార్యక్రమానికి పూనుకున్న సింగరేణి యాజమాన్యం.ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా క్వాటర్లను తొలగించడం సరియైనటువంటిది కాదన్నారు. కార్మికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి కార్మికుల అభిప్రాయం మేరకు వారికి సంతృప్తికరంగా కార్యక్రమం చేపట్టాలని అన్నారు. కార్మిక సంఘాలు కార్మికులకు అండగా నిలబడాలని సింగరేణి యజమాన్యం అనుసరిస్తున్న ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకించాలని అన్నారు. సింగరేణి యాజమాన్యం పునర్ ఆలోచించి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ఈ సమావేశంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు నాయకులు జక్కుల నారాయణ, ఈ నరేష్, ఆంజనేయులు, కృష్ణ ప్రసాద్, రత్నకుమార్, కుమార్. తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం






సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట సందర్భంగా మందుల వరలక్ష్మి మాట్లాడుతూ, పల్లె పల్లెలనా ముదిరాజ్ ఏ జెండా ఎగరవేయాలి పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా ముదిరాజ్ గుండెల్లో చైతన్య ఎజెండా మొట్టమొదటిసారి ముదిరాజులే మత్స్యకారులనే నిదాన నినాదంతో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నవంబర్ 21 2014 నాడు ఆవిర్భావించిన సంఘమే తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ నాటి నుండి నేటి వరకు ప్రభుత్వం మెప్పించి ఒప్పించి తెలంగాణ ప్రభుత్వం మత్సకారుల జీవితాలలో గణనీయ మార్పులు తీసుకోని వచ్చిన సంఘం తెలంగాణ ముదిరాజ్ మహాసభ మాత్రమే తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రతి ముదిరాజ్ గుండెను తాగింది, అనటంలో ఎటువంటి సందేహం లేదు గత 68 సంవత్సరాలుగా భిన్నంగా 10 సంవత్సరాల ప్రయాణంలో సాధించినవి కొన్ని అయినా సాధించాల్సింది ఎంతో ఉంది అందుకోసం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండాను ముదిరాజుల ఏజెండాను బలంగా ముందుకు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ప్రతి గ్రామంలో పట్టణంలో జిల్లా కేంద్రంలో రాష్ట్ర కేంద్రంలో ముదిరాజ్ జెండా ఎగరవేయండి మరియు ర్యాలీలు సంబరాలతో, తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు మరియు ప్రపంచ మత్సకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందాం రాష్ట్ర ముదిరాజ్ మహాసభ మహిళా అధ్యక్షురాలు మందుల వరలక్ష్మి,, విజయ ముదిరాజ్, హరి ప్రసాద్ ముదిరాజ్, అరుణ్ ముదిరాజ్, సుధాకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# 21 నుంచి జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆంథోని పాఠశాలలో ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు జరిగే వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు పాల్గొనాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కోరారు. సంగారెడ్డి లోని క్యాంపు కార్యాలయంలో వైజ్ఞానిక ప్రదర్శన కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల లోని ప్రతిభ వెలుగులోకి తీసుకొని వచ్చేందుకు వైజ్ఞానిక ప్రదర్శన ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి లో ఒక వైజ్ఞానిక నైపుణ్యం ఉంటుంది ఆ యొక్క విద్యార్థి యొక్క నైపుణ్యతను వెలుగులోకి తీసుకురావాలంటే ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు చేయాలని సంగారెడ్డి అంతోని స్కూల్ పాఠశాలలో 21 నుంచి మంచి వైజ్ఞానిక కేంద్ర ప్రదర్శన ఇచ్చిన వారికి , ప్రజెంటేషన్ మరియు విద్యార్థులకు ప్రతిభ అవార్డులు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారుల అండదండలతో పచ్చని చెట్లు నరికి వేస్తున్న కలప స్మగ్లర్లు....



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ లో విచ్చాలవిడిగా కలప అక్రమ రవాణా కు స్థానిక ఫారెస్ట్ అధికారుల అండ ఒక వైపు ప్రభుత్వాలు చెట్లు పెంచాలి,అడవులు పెంచాలి అని హరితహారం కోసం కోట్లు ఖర్చు చేస్తూ ప్రతి సంవత్సరం అధికారికంగా ఎన్నో చర్యలు తీసుకుంటున్నారు.కాని అందుకు విరుద్ధంగా తూప్రాన్ మండలంలో కలప స్మగ్లర్లకు తూప్రాన్ ఫారెస్ట్ అధికారుల అండదండలతో విచ్చలవిడిగా పచ్చని చెట్లు నరికి వేస్తున్నారు, ఒకవైపు మొక్కలు నాటుటకు ప్రభుత్వం చర్యలు తీస్కుంటుండగా కలప స్మగ్లర్ లు అధికారులకు మామూలు ఇస్తూ ఎవరైనా అడిగితే దీనికి ఏలాంటి పర్మిషన్ అవసరం లేదు అని అడిగినవారికి అధికారులే స్మగ్లర్లతో కుమ్మక్కై చెప్పిపిస్తున్నారు, పచ్చని చెట్లను నరికివేస్తూ కలప రవాణా చేస్తూ ప్రభుత్వ ప్రయత్నాలకు సవాలు విసురుతున్నారు.ఇంత జరుగుతున్నా అధికారులు ఏంచేస్తున్నారనే అనుమానం వచ్చిన అసలు అక్రమ రవాణా కు సహకారం అంధించేది స్థానిక ఫారెస్ట్ అధికారులు అనే నిజం ఉన్నతధికారులు గ్రహించి చర్యలు తీసుకుంటారా..? లేక వారికె వత్తాకు పలుకుతారా చూడాలి

# లోక అదాలత్ లో కక్ష దారులకు సత్వర న్యాయం చేయాలి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమాణిక్యం... లోక అదాలత్లో లో ఓ కక్ష దారులకు సత్వర న్యాయం అందుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర అన్నారు. సంగారెడ్డి లోని జిల్లా కోర్టు లో మంగళవారం న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 14వ తేదీన జిల్లాలోని అన్ని కోర్టులలో లోక అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కువ కేసులు పరిష్కరించేలా న్యాయవాదులు చూడాలని సూచించారు. చిన్నచిన్న కేసులు కొట్లాట కేసులు ఆల్మగల కేసులు ఇలాంటివి పరిష్కరించేలా చూడాలని న్యాయవాదులకు సూచించారు. కొట్లాడుకొని కక్ష దారులుగా ఉన్నటువంటి వారిని కూడా న్యాయం చేయాలని ఆమె తెలిపారు.

https://epaper.vasthavatelangana.com
బుధవారం, 20 నవంబర్, 2024

# పవన్ కళ్యాణ్‌పై హైదరాబాద్‌లో కంప్లైంట్

ఈ బహిరంగ సభల్లో ప్రసంగించిన పవన్ కళ్యాణ్.. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. కేంద్ర ప్రభుత్వ పనితీరుతో పాటు ప్రస్తుతం రాజకీయాల్లో ఉన్న పరిస్థితులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇదే క్రమంలో.. తెలంగాణ, హైదరాబాద్‌లోని రాజకీయ పరిస్థితులపై పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పోలీసులు 15 నిమిషాలు కళ్లు మూసుకుంటే హిందువులకు తామేంటో చూపిస్తామని హైదరాబాద్‌లో కొందరు నేతలు అంటున్నారని ఎంఐఎం నేతలను ఉద్దేశించి పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. అలాంటి ప్రభుత్వాలు వద్దని తెలిపారు. ఈ ఎన్నికల్లో విడిపోయి బలహీనపడదామా.. కలిసి బలంగా నిలబడదామా అని ప్రశ్నించారు. విడిపోయి హిందువుల అస్తిత్వాన్ని ప్రమాదంలోకి నెట్టేద్దామా.. కలిసి బంగారు భవిష్యత్తు నిర్మించుకుందామా అంటూ పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సర్వత్రా చర్చకు తెరలేపాయి. అయితే పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ఎంఐఎం నేత ముబాషీర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ప్రజలను.. అందులో ముఖ్యంగా అన్ని రకాల మతాల ప్రజలు కలిసి ఉంటున్న పాతబస్తీవాసులను అవమానపరుస్తూ వ్యాఖ్యలు చేసినందుకు పవన్ కళ్యాణ్ మీద కేసు నమోదు చేయాలని హైదరాబాద్ పోలీసులను డిమాండ్ చేశారు. నగరంలో శాంతి భద్రతలను, లా అండ్ ఆర్డర్‌ను ఎంతో జాగ్రత్తగా మెయిన్‌టేన్ చేస్తున్న హైదరాబాద్ పోలీసులను కూడా పవన్ కళ్యాణ్ అవమానపరిచినట్టేనని వివరించారు. గత 20 ఏళ్లుగా గణేష్ ఉత్సవాల్లాంటి పండుగల్లో ఎలాంటి మతపరమైన ఘర్షణలు లేకుండా జరుపుకుంటున్నామని.. అందులో పోలీసులు ఎంతగానో కృషి చేస్తుంటే.. పవన్ కళ్యాణ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయటం సరికాదని ముబాషీర్ మండిపడ్డారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా చేసిన సీఎం చంద్రబాబు నాయుడిని కూడా పవన్ కళ్యాణ్ అవమానించినట్టేనంటూ ముబాషీర్ తన ట్విట్టర్ అకౌంట్ ద్వారా చెప్పుకొచ్చారు.

ముబాషీర్ ట్వీట్‌పై స్పందించిన సీవీ ఆనంద్.. లీగల్ ఒపీనియన్ తీసుకుని ముందుకెళ్తామని సమాధానం ఇచ్చారు. మరి.. హైదరాబాద్ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే తెలుగు ప్రజలపై నటి కస్తూరి చేసిన వ్యాఖ్యలపై అక్కడి పోలీసులు సీరియస్‌గా స్పందించి.. ఆమెను అరెస్ట్ చేసి రిమాండ్‌కు కూడా పంపించిన నేపథ్యంలో.. ఇప్పుడు పవన్ కళ్యాణ్ మీద కేసు పెడతారా.. నోటీసులు ఇస్తారా.. ఏం చేస్తారన్నది సర్వత్రా ఉత్కంఠగా మారింది.

# హైదరాబాద్ మెట్రోతో రూ.6 వేల కోట్ల నష్టం

హైదరాబాద్ నగరవాసులకు మెట్రో రైలు సౌకర్యవంతమైన, సులభతరమైన ప్రయాణాన్ని అందిస్తోంది. రోజూ 4 నుంచి 5 లక్షల మంది ప్రయాణాలు సాగిస్తూ.. తమ గమ్యాలకు చేరుకుంటున్నారు. అయితే.. ఇప్పటికే హైదరాబాద్ మెదటి దశలో మూడు కారిడార్లలో రైళ్లు పరుగులు పెడుతుండగా.. రెండో దశలో భాగంగా మరో ఐదు కారిడార్లలో మెట్రో మార్గాన్ని విస్తరిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే డీపీఆర్ సిద్ధం కాగా.. ఆయా మార్గాల్లో భూసేకరణకు ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ క్రమంలో.. హైదరాబాద్ మెట్రో రెండో దశపై ఎండీ ఎన్వీఎస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ నిర్మాణం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ మెట్రో సెకండ్ ఫేజ్‌పై సీఎం రేవంత్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించామని తెలిపారు. రెండో దశలో సుమారు 76 కిలో మీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణాన్ని చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు చాలా సవాళ్లతో కూడుకున్నదని.. మెట్రో రెండో దశ నిర్మాణం చేపట్టేందుకు ప్రైవేటు సంస్థలేవి ముందుకు రావడం లేదని ఎన్వీఎస్ రెడ్డి చెప్పుకొచ్చారు. హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశ నిర్మాణంలో ఎల్ అండ్ టీ సంస్థకు భారీగా నష్టం వాటిల్లిందని ఎన్వీఎస్ రెడ్డి పేర్కొన్నారు. ఆ అనుభవంతో ప్రైవేటు సంస్థలు రెండో దశ నిర్మాణానికి ముందుకు రావడానికి భయపడుతున్నాయని తెలిపారు. మెదటి దశ మెట్రో ప్రాజెక్టు వల్ల ఎల్ అండ్ టీ సంస్థకు సుమారు రూ. 6000 కోట్ల నష్టం వచ్చిందని పేర్కొన్నారు. ఏడాదికి రూ. 1300 కోట్ల నష్టాన్ని ఎల్ అండ్ టీ సంస్థ భరిస్తోందని ఎన్వీఎస్ రెడ్డి చెప్పుకొచ్చారు. మిగతా రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలే మెట్రోను నిర్వహిస్తున్నాయని చెప్పుకొచ్చిన ఎన్వీఎస్ రెడ్డి.. మెట్రో నిర్మాణానికి అప్పులు ఇచ్చేందుకు బ్యాంకులు కూడా ఆసక్తి చూపడం లేదని వివరించారు. మెట్రోను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్మించాలని సీఎంకు సూచించినట్లు చెప్పారు. రెండో దశ మెట్రో నిర్మాణానికి రూ. 24,269 కోట్లు అవసరం అవుతున్నాయని తెలిపిన ఎన్వీఎస్ రెడ్డి.. ఇందులో 48 శాతం నిధులు జైకా (%జీ×జూ%) ద్వారా సమకూరుతున్నాయని వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టుపై మంత్రివర్గ ఆమోదం వచ్చిన తర్వాతే కేంద్రానికి సిఫారసులు పంపించామని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే మెట్రో రెండో దశ పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. మరోవైపు.. హైదరాబాద్ ప్రజల పూర్తి సహకారం ఉంటే రెండో దశ మెట్రో ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయగలమని ఎన్వీఎస్ రెడ్డి వివరించారు.

# ఇకపై ఉమ్మడి పనిచేయనున్న హైడ్రా, పీసీబీ

నగరంలో చెరువుల పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు హైడ్రా , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కలిసి పని చేయాలని నిర్ణయించాయి. చెరువులు ఆక్రమణ, కాలుష్యానికి గురికాకుండా హైడ్రా చర్యలు ముమ్మరం చేసింది. వాటిని పరిరక్షిస్తూ పర్యావరణ హితంగా మార్చాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా హైడ్రా ముందడుగు వేసింది. ఈ మేరకు సోమవారం రోజున పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యాలయంలో పీసీబీ సెక్రటరీ రవితో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కీలక చర్చలు జరిపి, వివిధ అంశాలపై కలిసి ముందుకెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు. పీసీబీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఇరు విభాగాల అధికారులూ పాల్గొన్నారు. చెరువుల పరిరక్షణ, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా కాపాడడం, వరదనీరు, కాలువలు, ప్రజావసరాల కోసం కేటాయించిన స్థలాల పరిరక్షణ వంటి హైడ్రా లక్ష్యాలను రంగనాథ్ సమావేశంలో ప్రస్తావించారు. చెరువుల్లోకి మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు, కాలుష్య కారకాలు చేరకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఇరుపక్షాలు చర్చించాయి. ముఖ్యంగా కాలువల్లో పారిశ్రామిక వ్యర్థాలు డంప్ చేయకుండా ఇరు విభాగాల అధికారులతో నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. చెరువులు, కాలువల్లో పారిశ్రామిక వ్యర్థాలు కలుస్తున్నాయా, లేదా? అనే విషయంలో ఆ నీటిని పరీక్షించాలని అధికారులు తీర్మానించారు. ఒకవేళ రసాయనాలు కలిస్తే అవి ఏ కంపెనీవో తెలుసుకునే వ్యవస్థనూ అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. తద్వారా వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని అధికారులు రంగనాథ్, రవి భావిస్తున్నారు. అలాగే పారిశ్రామిక వర్గాలతో సమావేశం ఏర్పాటు చేసి పీసీబీ నిబంధనలు తూ.చ. తప్పకుండా పాటించేలా అవగాహన కల్పించాలని తీర్మానించారు. ఆ తర్వాత కూడా వారు వ్యర్థాలను కాలువల్లో కలిపితే ఆయా కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిసైడ్ చేశారు. స్థానిక నివాసితులు, పర్యావరణ వేత్తలు, విద్యార్థులతో చెరువుల పరిరక్షణ కమిటీలు నియమించి, వారి భాగస్వామ్యంతో కాలుష్యానికి చెక్ పెట్టాలని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే నమోదైన కేసులు, ఫిర్యాదుల ఆధారంగా లోతుగా విచారించి నిందితులను కట్టడి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పర్యావరణాన్ని కాపాడి భవిష్యత్ తరాలకు మెరుగైన జీవనాన్ని అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం మేరకు ఇరు విభాగాలూ సమన్వయంతో కలసి పని చేయాలని నిర్ణయం తీసుకున్నాయి.

# మణిపూర్ పరిస్థితే లగచర్లలోనూ

న్యూఢిల్లీ, నవంబరు 18: తెలంగాణలోని లగచర్లలోనూ మణిపూర్ వంటి పరిస్థితే ఉందని, అక్కడి గిరిజనుల గోడు దేశమంతా వినాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. తెలంగాణలో గిరిజనులకు న్యాయం దక్కడం లేదని, అందుకే వారి సమస్యను దేశ రాజధాని ఢిల్లీకి తీసుకొచ్చామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అస్థిరపరచాల్సిన అవసరం తమకు లేదని, ఐదేళ్లూ ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరుకుంటున్నామన్నారు.

ఢిల్లీకి కావాల్సిన మూటలు అందించగల సత్తా రాష్ట్రంలో రేవంత్ రెడ్డికి మాత్రమే ఉందన్నారు. అందుకే ఆయనే ఐదేళ్లూ ముఖ్యమంత్రిగా ఉంటాడని భావిస్తున్నానని, ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఆ తర్వాత 15ఏళ్లు అధికారం తమదేనన్నారు. సోమవారం ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్‌లో లగచర్ల బాధితులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తొలుత లగచర్ల ఘటన, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిల గత వ్యాఖ్యల వీడియోను ప్రదర్శించారు. ఆ తర్వాత కేటీఆర్ మాట్లాడుతూ మణిపూర్, ముంబైలోని ధారావి, యూపీలోని ఝాన్సీ ఘటనపై తాము విచారం వ్యక్తం చేస్తున్నామని, లగచర్ల ఘటన వాటికంటే తక్కువేం కాదన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గిరిజన మహిళలపై చేసిన అఘాయిత్యాలను దేశ ప్రజలందరికీ తెలిసేలా చేసేందుకే ఢిల్లీకి వచ్చామన్నారు. రైతులు, బీసీ, దళితులు, గిరిజనుల సంక్షేమం గురించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పదే పదే ప్రస్తావిస్తారని, అయితే రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో గిరిజన మహిళల ఆవేదనను రాహుల్ వినాలన్నారు. అర్ధరాత్రి పోలీసులు వచ్చి ఎలా లైంగిక దాడులు చేస్తున్నారో, ఎలా శారీరకంగా హింసించారో, ఎలా అరెస్టులు చేస్తున్నారో లగచర్ల బాధితులు వివరంగా చెబుతున్నారని, ఆ దమనకాండపై ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. దేశంలో తెలంగాణ అనే రాష్ట్రం ఉందని ప్రధాని మరిచిపోయారా? అని వ్యాఖ్యానించారు. 50 నుంచి 60 ఏళ్లుగా ఇవే భూములపై ఆధారపడి బతుకున్నామని, రేవంత్‌రెడ్డి అల్లుడి ఫార్మా కంపెనీ కోసం తమ భూములను కోల్పోవాలా? అని గిరిజనులు ప్రశ్నిస్తున్నారన్నారు. తెలంగాణలో చిన్నపిల్లలు పిలిచినా వస్తానని చెప్పిన రాహుల్‌కు గిరిజన మహిళ ఆక్రందనలు ఎందుకు వినిపించటం లేదన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అంటూ రాహుల్ మాటలు చెప్పడం కాదని, కాంగ్రెస్ ముఖ్యమంత్రి అరాచకాలను ఆపాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచిగిరిజనుల భూములు లాక్కునే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. ఫార్మా విలేజ్ కోసం తమ భూములు ఇవ్వబోమని 9 నెలలుగా లగచర్ల రైతులు పోరాటం చేస్తుంటే ముఖ్యమంత్రి సహా ఎవరూ వారికి సమయం ఇవ్వలేదన్నారు. కలెక్టర్ వచ్చినప్పుడు నిరసన తెలిపినందుకు వారిని అరెస్టు చేశారన్నారు. దాదాపు 30 మంది రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్నారు. సంగారెడ్డి జైలుకెళ్లి చూశామని, వాళ్లు నడవలేకపోతున్నారని తెలిపారు. కొట్టామని జడ్జి ముందు చెబితే మళ్లీ కొట్టి కుటుంబ సభ్యులపై కేసులు పెడతామని బెదిరిస్తున్నారన్నారు. లగచర్లలోనే కాదని, భూములు ఇవ్వబోమని సంగారెడ్డిలో కూడా రైతులు ఆందోళన చేశారన్నారు. రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పూర్తిగా వాళ్ల ఫ్యామిలీ ప్యాకేజ్‌గా మార్చేస్తున్నారన్నారు. తాము ఫార్మాసిటీ కోసం దాదాపు 14 వేల ఎకరాల భూమి సేకరించామని, అయితే తాము రైతులను ఒప్పించి, మెప్పించి వారికి సరైన పరిహారం ఇచ్చామన్నారు. భూమి ఇచ్చే రైతులకు అన్యాయం జరగవద్దని కాంగ్రెస్ పార్టీయే భూసేకరణ చట్టం తీసుకొచ్చిందని, కానీ తెలంగాణలో గిరిజనుల భూముల విలువ రూ.60 లక్షలు ఉంటే, కనీసం రూ.8 లక్షలు కూడా ఇవ్వడం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రైవేట్ సైన్యంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. సీఎం సోదరుడు రైతులను బెదిరిస్తూ, పాల్పడుతున్న అరాచకాలపై ఇప్పటికీ ఒక్క కేసు కూడా పెట్టలేదన్నారు.

ఆయన వార్డు సభ్యుడు కూడా కాదని, కానీ ఆయనకు ప్రోటోకాల్ ఇచ్చి కలెక్టర్ వచ్చి స్వాగతం పలుకుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అకృత్యాలపై, ప్రజల సమస్యలపై బీజేపీ నాయకులు మాట్లాడటం లేదన్నారు. లగచర్ల బాధితులకు ఎస్సీ, ఎస్టీ, మహిళా, మానవ హక్కుల కమిషన్ల ద్వారా న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉందని కేటీఆర్ అన్నారు. అఘాయిత్యాలకు పాల్పడిన పోలీసులకు నోటీసులు ఇస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. కేంద్రానికి కూడా మనసుంటే ఈ విషయంలో వెంటనే విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

## ఓరుగల్లు ప్రజల దశ తిరిగినట్టే

తెలంగాణ రాష్ట్రానికి రెండో రాజధానికి వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి.. ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో.. రాష్ట్రవ్యాప్తంగా ప్రజా విజయోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహిస్తోంది. కేవలం సంబరాలతో మాత్రమే సరిపెట్టకుండా.. వరాల జల్లులు కూడా కురిపిస్తోంది సర్కారు. ఈ క్రమంలోనే.. ప్రజా విజయోత్సవ వేడుకల్లో భాగంగా హన్మకొండ, వరంగల్, కాజీపేట ట్రై సిటీల అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. నవంబర్ 19న సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనకు ముందే.. వరాల జల్లు కురిపించి.. ట్రై సిటీస్ ప్రజలకు శుభవార్త వినిపించింది ప్రభుత్వం. వరంగల్... కాకతీయ కాలం నుంచి చారిత్రక ప్రాశస్త్యం కలిగిన నగరమని.. తెలంగాణలో రాజధాని హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరమని ప్రభుత్వం పేర్కొంది. అయితే.. ఇలాంటి నగరంపై దశాబ్దకాలంగా నిర్లక్ష్యపు నీడలు కమ్ముకున్నాయని చెప్పుకొచ్చారు. చారిత్రక నగరాన్ని అభివృద్ధి బాటన నడిపించడానికి ప్రజా ప్రభుత్వం నడుం బిగించిందని స్పష్టం చేసింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. 2041 మాస్టర్ ప్లాన్‌తో వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రచించినట్టు సర్కార్ పేర్కొంది. ప్రజా పాలన– ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్టు ప్రకటించింది. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్ మహా నగరం అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేని విధంగా రూ. 4962.47 కోట్లు కేటాయించింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో వివిధ విభాగాల పరిధిలో నగరంలో చేపట్టే పనులకు ఈ నిధులు మంజూరు చేసింది.

## కరాటే లో జాతీయస్థాయిలో ఎంపికైన శ్రీకృష్ణ నగర్ కాలనీవాసి.

రాష్ట్రస్థాయిలో ఖమ్మంలో జరిగినటువంటి కరాటే పోటీలలో సదాశివపేట లోని శ్రీకృష్ణ నగర్ కాలనీ వాసుడు సాలె ఓంకార్ ప్రతిభ కనబరిచాడు. త్వరలో జాతీయస్థాయిలో మధ్యప్రదేశ్లో జరిగేటటువంటి టోర్నమెంట్ కు ఎంపిక అయ్యాడు. కరాటే మాస్టర్లు అరిఫ్ అహ్మద్, సాజిద్ గ్రాండ్ మాస్టర్ మహమ్మద్ అలీ బెల్ బహదూర్ వంశీ ఎంపికైన కరాటే విద్యార్థికి సన్మానించడం జరిగింది.



## మహారాష్ట్రలో ఓటమి మోదీకి ముందే తెలిసింది!

హైదరాబాద్, నవంబరు 18 : మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ కూటమి ఓడిపోతుందనే విషయం ప్రధాని మోదీకి ముందే తెలిసిపోయిందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకే మోదీ మూడు రోజులుగా ప్రచారం చేయకుండా విదేశాలకు వెళ్లి పోయారన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పుణెలో జరిగిన మీడియా సమావేశంలో, కడెగావ్‌లో నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో విఫలమైన ప్రధాని మోదీ.. తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ ప్రభుత్వాల హామీల అమలుపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ గ్యారెంటీలంటే కచ్చితమైన గ్యారెంటీలు అని, అవి.. మోదీ గ్యారెంటీల్లా కాదని అన్నారు. కేంద్ర మంత్రితోగానీ, కేంద్ర ఉన్నతాధికారి ఆధ్వర్యంలోగానీ ఒక కమిటీని వేసి తెలంగాణకు పంపిస్తే రాష్ట్రంలో హామీల అమలుపై ఆ కమిటీకి వివరాలు ఇస్తానని చెప్పారు. మోదీ 11 ఏళ్ల పాలనలో చెప్పుకోవడానికి ఒక్క విజయగా?థ కూడా లేకపోవడంతో ప్రతి ఎన్నికల ముందు బాంబుపేలుళ్లు, ఇతర విషయాలను తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు. 2014 ఎన్నికలకు ముందు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, దేశంలోని ప్రతి పేదవాడికీ ఇల్లు నిర్మిస్తామంటూ నరేంద్రమోదీ హామీ ఇచ్చారని రేవంత్ గుర్తు చేశారు. కానీ, చివరికి మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తెచ్చారన్నారు. దేశంలోనే అత్యధికంగా రైతు ఆత్మహత్యలు మహారాష్ట్రలో చోటుచేసుకుంటున్నాయని, ప్రధాని మోదీ ఈ విషయంపై ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. ఏటా 2కోట్ల ఉద్యోగాలని చెప్పిన ప్రధాని మోదీ.. 11 ఏళ్ల పాలనలో అందులో ఒక్క శాతం కూడా ఇవ్వలేదని రేవంత్ అన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు ఏటా 2 కోట్ల ఉద్యోగాలపై లోక్‌సభలో ప్రశ్న అడిగితే కేవలం కేవలం 7.50 లక్షల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చినట్లుగా మోదీ ప్రభుత్వం సమాధానం ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతుల ఖాతాల్లో రూ. 18 వేల కోట్లు వేసి వారి రుణాలను మాఫీ చేశామని తెలిపారు. 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. యూపీఏ హయాంలో సోనియాగాంధీ సూచన మేరకు దీపం పథకం కింద రూ. 400కే గ్యాస్ సిలిండర్, స్టవ్‌లను అప్పటి ప్రభుత్వం అందజేసిందన్నారు. మోదీ ప్రధాని అయ్యాక రూ. 400 సిలిండర్‌ను రూ. 12000కు పెంచేశారని, తద్వారా పేద మహిళలు వంటింట్లో దాచుకున్న డబ్బును మోదీ చోరీ చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో తాము పేద మహిళలకు రూ. 500కే సిలిండర్ ఇస్తున్నామని తెలిపారు. ప్రధాని మోదీ, బీజేపీ నేతలు హైదరాబాద్‌కు వస్తే సచివాలయంలో కూర్చోబెట్టుకుని తాను చెప్పిన ప్రతి అంశానికీ వివరాలను అందజేస్తానని, ఇందులో ఏమైనా తప్పులు ఉంటే క్షమాపణలు చెబుతానని ప్రకటించారు. మహారాష్ట్ర ప్రజలు మహా వికాస్ అఘాడీని గెలిపిస్తే తెలంగాణలో అమలవుతున్నట్లుగానే ఇచ్చిన హామీలన్నీ అమలవుతాయని చెప్పారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794

# సంగారెడ్డిలో ఇందిరా గాంధీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి పట్టణంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా సంగారెడ్డి లోని ఆమె విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీజీ ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి మాట్లాడుతూ బ్యాంకులను జాతీయకరణ చేసిన ఘనత ఇందిరాగాంధీకి దక్కిందని ఆమె తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా లో ఎంపీగా గెలిచి ఆమె ప్రధానమంత్రి అయ్యారని ఆమె ఆలోచన విధానం బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి చేయాలని ఆలోచన సంకల్పంతో ఆమె ప్రధానిగా అయ్యిందని ఆమె తెలిపారు. ఇందిరాగాంధీ సేవా కార్యక్రమాలు ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ చేసినటువంటి పనులను ఇప్పుడు మళ్లీ రేవంత్ రెడ్డి ఆధీనంలో ఇందిరాగాంధీ సేవలు అమల్లోకి వస్తున్నాయని ఆమె తెలిపారు.

# ప్రపంచ ఉక్కు మహిళగా పేరుగాంచిన ధీశాలి స్వర్గీయ ఇందిరా గాంధీ..

- సంక్షేమం, అభివృద్ధికి మారుపేరు ఇందిర పాలన..
- ఇందిరా గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ పాలన..
- నీలం మధు ముదిరాజ్..





పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: ప్రపంచ దేశాలలో ఉక్కు మహిళాగా మాత్రమే కాకుండా తన పాలన దక్షతతో పేరుగాంచిన వీరవనిత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ అని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకొని చిట్కూల్ లోని ఎన్.ఎం.ఆర్ క్యాంపు కార్యాలయాంలో పేదలకు ఆమె అందించిన సంక్షేమాని స్మరించుకుంటూ ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పేదలకు సంక్షేమం, అభివృద్ధి ని దగ్గరికి చేసి భారతీయుల గుండెలో పదిలంగా నిలిచిపోయారని తెలిపారు. ఆనాడు ఆ మహానేత ముందు చూపుతో చేపట్టిన సంక్షేమ పథకాల ఫలితంగా దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తుందని స్పష్టం చేశారు.

# ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన బాలానగర్ డిసిపి సురేష్ కుమార్



కూకట్ పల్లీ నవంబర్ 19 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లీ వివేకానందనగర్ రిక్రియేషన్ క్లబ్ లో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మేఘా మెడికల్ మరియు క్యాన్సర్ స్క్రీమింగ్ క్యాంప్ ని మంగళవారం బాలనగర్ జోన్ డిసిపి సురేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డి సి పి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో మూడు రోజులపాటు జరుగునున్న ఉచిత వైద్య పరీక్షలు బాలానగర్ జోన్ పోలీసు వారి కుటుంబ సభ్యులు కు అన్ని రకాల ఆరోగ్య సమస్యలను పరిశీలించి క్యాన్సర్ పరీక్షలు చేస్తున్నారని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ అడిషనల్ డీసీపీ సత్యనారాయణ కూకట్ ఏసీపీ శ్రీనివాసరావు , బాలనగర్ ఎసిపి హనుమంతరావు కూకట్ పల్లి సిఐ ముత్తు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిన్నారం సీఐగా నయీముద్దీన్ బాధ్యతల స్వీకరణ



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం సి ఐ గా నయీముద్దీన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జిన్నారం సీఐగా ఇప్పటివరకు విధులు నిర్వహించిన సుధీర్ కుమార్ హైదరాబాద్ కు బదిలీపై వెళ్లారు. అక్కడి నుంచి జిన్నారం కు బదిలీపై నయీముద్దీన్ వచ్చారు. శాంతిభద్రతలు కాపాడడంలో ప్రతి ఒక్కరి సహకారం తో విధి నిర్వహణ చేస్తారని సీఐ తెలిపారు.

# బాన్సువాడ బంద్ కు పిలుపునిచ్చిన హిందూ సంఘాలు

బాన్సువాడ పట్టణంలో పెద్ద హనుమాన్ మందిరంలో అన్ని కుల సంఘాలు సమావేశం నిర్వహించారు. హిందూ సంఘం ఆధ్వర్యంలో బంద్ కు పిలుపునిచ్చారు. మంగళవారం హిందూ సంఘాల ఆధ్వర్యంలో ప్రతి ఒక్క హిందువు వ్యాపారస్తులు వ్యాపారాలను మూసి ఉంచి హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంధును విజయవంతం చేయాలని, స్వచ్ఛందంగా తమ వ్యాపారాలను బంద్ పెట్టాలని కోరారు.

# అనాథలకు, అభాగ్యులకు అండగా నిలబడదాం..

- మానసిక రోగులకు పునర్జన్మ ఇవ్వడం అభినందనీయం..
- మాతృదేవోభవ ఆనాథశ్రమ సేవలు ప్రశంసనీయం..
- నీలం మధు ముదిరాజ్..
- ఆశ్రమ నిర్వాకులను శాలువాతో సత్కరించి అభినందించిన నీలం మధు..





పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: ఆనాథలకు, అభాగ్యులకు, మానసిక రోగులకు అండగా నిలబడి సంపూర్ణ సహకారం అందిద్దామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల పరిధిలోని నాదర్ గుల్ గ్రామ పరిధిలో గట్టు గిరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాతృదేవోభవ ఆనాథశ్రమంలో మానసిక రోగికి పునర్జన్మ ఇచ్చి ఆశ్రయం కల్పించే కార్యక్రమంలో నీలం మధు పాల్గొన్నారు. అంతకుముందు ఆశ్రమ ఆవరణలో ఉన్న శివుడుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ మానసిక రుగ్మతలతో బాధపడుతున్న అభాగ్యులతో పాటు ఆనాథలకు అండగా నిలబడి చేరదిస్తున్న మాతృదేవోభవ అనాథశ్రమ సేవలను ఆయన కొనియాడారు. నా వంతుగా వారికి సంపూర్ణ సహకారాలను అందిస్తానన్నారు. సామాజిక సేవలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరూ ఇలాంటి సంస్థలకు చేయుతానందించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆశ్రమంలో 135 మందికి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మల్కాపురం మల్లేష్, భరత్, శ్రీధర్, బాలు, ఆశ్రమం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు,

# పేదరిక నిర్మూలన చేసిన నాయకురాలు ఇందిరా గాంధీ



రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గుమ్మడిదల మండలం కొత్తపల్లి లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పీసీసీ మెంబర్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కేకు కట్ చేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పీసీసీ మెంబర్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ఘనత మాజీ ప్రధానమంత్రి భారతరత్న ఇందిరాగాంధీ ది అన్నారు. దేశంలో మరే ప్రధాని చేపట్టని విధంగా ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయ కరణ, రాజభరణాల రద్దు ఇలాంటి పథకాలతో పాటు గరీబి హటావో పేరుతో నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ ని ఈ తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఆదర్శంగా పరిపాలించిన తీరుతో పాటు దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఘనంగా సన్మానించారు. భారతదేశ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జన్మదిన ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ విజయ్ కుమార్, మాజీ వార్డ్ మెంబర్ ఆగం రాజు,గాలి మల్లేష్, గ్రామ అధ్యక్షుడు చాకలి చంద్రయ్య, యువ నాయకుడు సూరారం మహేష్ ,ఆగం మల్లేష్, హనుమంత రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘశ్రేణి హైపర్‌సానిక్ క్షిపణి పరీక్ష సక్సెస్



న్యూఢిల్లీ : దీర్ఘ శ్రేణి హైపర్‌సానిక్ క్షిపణి పరీక్షను భారత్ తొలిసారి ఆదివారం విజయవంతంగా పరీక్షించింది. తద్వారా ఈ సాంకేతికత కలిగిన అతికొద్ది దేశాల సరసన నిలిచింది. గగనతల రక్షణ వ్యవస్థలను దాటుకొని అత్యంత వేగంతో లక్ష్యాలను ఛేదించగలగడం ఈ క్షిపణి ప్రత్యేకత. ఒడిశా తీరప్రాంతంలో చేపట్టిన లాంగ్‌రేంజ్ 'హైపర్‌సానిక్' క్షిపణి టెస్ట్ ఫ్లైట్ సక్సెస్ అయ్యిందని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఆదివారం ప్రకటించారు. మిస్సైల్‌ను అభివృద్ధి చేసిన డీఆర్‌డీవో సైంటిస్టులను అభినందించారు. ఈ విజయం అత్యంత క్లిష్టమైన, అధునాతన మిలటరీ టెక్నాలజీ కలిగిన దేశాల సరసన భారత్‌ను నిలిపిందని అన్నారు. అణ్వాయుధాల్ని, శక్తివంతమైన బాంబుల్ని ఈ మిస్సైల్స్‌తో ప్రయోగిస్తారు. ఈ క్షిపణిని హైదరాబాద్‌లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మిస్సైల్ కాంప్లెక్స్‌లో రూపొందించారు. హైపర్‌సానిక్ క్షిపణులు ధ్వని వేగం (మ్యాక్ 5–గంటకు 1,220 కిలోమీటర్లు) కంటే ఐదు రెట్ల వేగంతో ప్రయాణించగలవు. అంటే గంటకు 6,250 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లగలవు. కొన్ని అడ్వాన్స్‌డ్ క్షిపణులు గంటకు 24,140 కిలోమీటర్ల వేగంతోనూ ప్రయాణించగలవు. అంత మెరుపువేగంలో కూడా ఇవి శత్రు రాడార్‌లు, గగనతల రక్షణ వ్యవస్థలకు దొరక్కుండా దిశను మార్చుకోగలవు.

# మణిపూర్‌లో బీరెన్ సింగ్ ప్రభుత్వానికి షాక్..



ఇంఫాల్: మణిపూర్‌లో బీజేపీకి మిత్రపక్షమైన నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) షాక్ ఇచ్చింది. సీఎం బీరెన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించింది. రాష్ట్రంలో జాతి హింసను నియంత్రించడంలో, సాధారణ పరిస్థితిని పునరుద్ధరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించింది. కాన్రాడ్ సంగ్మా నేతృత్వంలోని ఎన్‌పీపీ ఆదివారం ఈ మేరకు బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు లేఖ పంపింది. 'బీరెన్ సింగ్ నేతృత్వంలోని మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభాన్ని పరిష్కరించడంలో, సాధారణ స్థితిని పునరుద్ధరించడంలో పూర్తిగా విఫలమైందని మేం గట్టిగా భావిస్తున్నాం. ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలో బీరెన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వానికి తక్షణమే అమలులోకి వచ్చేలా మద్దతును ఉపసంహరించుకోవాలని నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) నిర్ణయించింది' అని అందులో పేర్కొంది. కాగా, మణిపూర్‌లో ఏడాదిపైగా మైతీ, కుకీ జాతుల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. వందల సంఖ్యలో మరణించగా వేల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. తాజాగా మైతీ వర్గానికి చెందిన మహిళలు, పిల్లలతో సహా ఆరుగురిని కిడ్నాప్ చేసిన కుకీ మిలిటెంట్లు దారుణంగా హత్య చేశారు. ఈ నేపథ్యంలో మైతీ వర్గం ప్రజలు భారీ నిరసన చేపట్టారు. సీఎం బీరెన్ సింగ్ నివాసంతోపాటు మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లపై ఆందోళనకారులు దాడులు చేశారు. మరోవైపు మణిపూర్‌లో తాజా హింస నేపథ్యంలో సంక్షోభం తీవ్రమవుతున్నది. దీంతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్నారు. ఆదివారం ఢిల్లీలో సీనియర్ అధికారులతో సమావేశమయ్యారు. మణిపూర్‌లో శాంతి భద్రతలను సమీక్షించారు. సోమవారం కూడా హోం మంత్రిత్వ శాఖలోని సీనియర్ అధికారులతో అమిత్ షా మరోసారి సమావేశమవుతారు.

ఇంఫాల్ : ఈశాన్య రాష్ట్రం మణిపూర్ రావణకాష్టంలా రగులుతున్నది. జాతుల మధ్య వైరంతో ఏడాదిన్నరగా అట్టుడుకుతున్నది. అయినప్పటికీ ప్రధాని నరేంద్రమోదీ నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హింసాత్మక ఘటనలతో రాష్ట్రంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉంటే.. ప్రధాని మాత్రం విదేశీ పర్యటనల్లో ఉన్నారని విపక్షాలు మండిపడుతున్నాయి. ఇప్పటివరకూ రాష్ట్రంలో కనీసం ఒక్కసారి కూడా ప్రధాని పర్యటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మణిపూర్‌పై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఇది తేటతెల్లం చేస్తున్నదని ఆరోపిస్తున్నాయి. మిలిటెంట్లు బందీలుగా పట్టుకుపోయిన ఆరుగురు మైతీలు మృతదేహాలుగా నదిలో తేలడంతో మణిపూర్‌లో మళ్లీ తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఆగ్రహంతో ఉన్న బాధితులు శనివారం మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లు, ఆస్తులపై దాడి చేశాయి. ఒక మూక తీవ్ర ఆగ్రహంతో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్, మంత్రులు సపం రంజన్, ఎల్ సుసీంద్రో సింగ్, వై కఖేంచంద్‌లతో పాటు బీజేపీ ఎమ్మెల్యేలు సపమ్ కుంజాకెసోర్, జోయ్‌కిషన్ సింగ్, మరికొందరి ప్రజాప్రతినిధుల ఇళ్లపై దాడులు చేశారు. ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా ఇంఫాల్‌లో నిరవధిక కర్ఫ్యూను విధించింది. ఏడు జిల్లాల్లో మొబైల్ సర్వీస్‌లు, ఇంటర్నెట్‌ను నిలిపివేసింది. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు రాజీనామా చేసే యోచనలో ఉన్నట్టు తెలిసింది. టీ రబీంద్రో, టీహెచ్ రాధేశ్యామ్, పావోనమ్ బ్రాజెన్‌లు రాజీనామా చేస్తారని ప్రచారం జరుగుతున్నది. అలాగే తనతో పాటు మిగిలిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చేస్తారని ఆ పార్టీ ఎమ్మెల్యే కీషామ్ మేఘచంద్ర ఆదివారం తెలిపారు.




# నిధులివ్వకపోతే మార్పుల్ని కట్టడి చేయలేం

బాకు: అభివృద్ధి చెందుతున్న దేశాలు వాతావరణ విపరిణామాలను ఎదుర్కొనేందుకు సన్నద్ధమవ్వాలంటే దానికి తగ్గ నిధుల్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చెందిన దేశాలు సమకూర్చకుండా అసాధ్యమని భారత్ పేర్కొంది. ఈ మేరకు బాకు వేదికగా కాప్29 సదస్సులో మరోసారి గట్టిగా గళం వినిపించింది. అంశాన్ని తీవ్రంగా తీసుకుని చర్చించకపోవడాన్ని నిలదీసింది. కార్యాచరణకు సంబంధించిన ఒక ప్లీనరీ సందర్భంగా శనివారం భారత్ తరఫు చర్చల ప్రతినిధి నీలేశ్ శా ఒక ప్రకటన చేశారు. "గ్రీన్‌హౌస్ ఉద్గారాలను అగ్రదేశాలే ఎక్కువగా వెలువరిస్తున్నాయి. ఎక్కువ వనరులున్న ఆ దేశాలు.. వాటిపై చర్యల విషయంలో స్పందించే దక్షత కలిగిఉన్నాయి. కానీ ఆ బాధ్యత నెరవేర్చడాన్ని అవి వాయిదా వేస్తున్నాయి. లక్ష్యాలను మార్చుకుంటూనే ఉన్నాయి. వారం రోజులుగా జరుగుతున్న చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. మా ప్రమేయం లేని కారణాలతో వాతావరణ మార్పుల పెను ప్రమాదాన్ని వేం ఎదుర్కోవాల్సి వస్తోంది. వీటిని ఎదుర్కొనేందుకు కావాల్సిన సామర్థ్యం వర్ధమాన దేశాలకు లేదు. ప్రత్యేక అవసరాలు, పరిస్థితులకు తగ్గట్టు వాతావరణ లక్ష్యాలు నిర్ణయించుకునే హక్కు మాకు ఉండాలి. మాకు సహాయం అందించాలే గానీ శిక్షించకూడదు. రెండు విధాలా మాలాంటి దేశాలే నలిగిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో అగ్రరాజ్యాలు తక్షణం, గట్టి చర్యలతో ముందుకు రావాలి" అని కోరారు.

# అమరావతి మాజీ ఎంపీ

## నవనీత్ రాణాపై దాడికి యత్నం..!

అమరావతి మాజీ ఎంపీ, నటి నవనీత్ రాణాపై పలువురు దాడికి యత్నించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా అమరావతి జిల్లా దరియాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో అల్లరి మూకలు దాడికి యత్నించడంతో పాటు కుర్చీలను విరగొట్టారు. ఈ ఘటనపై ఖల్లార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకుంది. ప్రచార కార్యక్రమం ఈ నెల 18తో ముగియనున్నది. దాంతో ఆమె దరియాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఖల్లార్‌పూర్ గ్రామంలో యువ స్వాభిమాన్ అభ్యర్థి రమేశ్ బండిలే మద్దతుగా ప్రచారం నిర్వహించారు. నవనీత్ రాణా ప్రసంగిస్తున్న సమయంలో ఆమెకు వ్యతిరేకంగా పలువురు నినదించారు. అయితే, ప్రచారసభలో ప్రసంగించిన అనంతరం వేదికపై నుంచి కిందకు రాగానే తనపై కుర్చీలు విసిరేందుకు కొందరు యత్నించారని నవనీత్ రాణా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రసంగానికి అడ్డు తగులుతూ గందరగోళం సృష్టించారని ఆరోపించారు.

అయితే, వారంతా ఓ వర్గానికి చెందిన వారని.. తనను దూషిస్తూ దాడికి యత్నించారని.. ఉమ్మివేశారన్నారు. తనను గన్‌మెన్స్ కాపాడి తీసుకువచ్చారన్నారు. ఈ క్రమంలో గన్‌మెన్‌లలో ఒకరికి గాయాలైనట్లు సమాచారం. కుర్చీ విసిరడంతో గాయమైనట్లు తెలుస్తున్నది.

# హెజ్‌బొల్లాకు మరో ఎదురుదెబ్బ.. కీలక ప్రతినిధి హతం!

హెజ్‌బొల్లాకు మరో ఎదురుదెబ్బ! లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో హెజ్‌బొల్లా ప్రధాన ప్రతినిధి మహమ్మద్ అఫిఫ్ మృతి చెందినట్లు సంబంధిత వర్గాలు ఓ వార్తాసంస్థకు వెల్లడించాయి. ఇటీవలి కాలంలో సెంట్రల్ బీరుట్‌పై టెల్‌అవీవ్ సేనలు దాడి చేయడం ఇదే మొదటిసారి. మరోవైపు.. గాజాలో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 12 మంది మరణించినట్లు పాలస్తీనా వైద్యాధికారులు తెలిపారు. మహమ్మద్ అఫిఫ్ అనేక సంవత్సరాలుగా హెజ్‌బొల్లా మీడియా వ్యవహారాల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇటీవలి కాలంలో హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్ తన దాడులను ఉద్ధృతం చేయడం, సంస్థ అధిపతి హసన్ నస్రల్లాను హతమార్చడం వంటి పరిణామాల అనంతరం బాహ్యప్రపంచంలో ఎక్కువగా కనిపించారు. ఇదిలా ఉండగా.. మిలిటెంట్లకు బలమైన స్థావరంగా ఉన్న బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాలపైనా ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు విరుచుకుపడ్డాయి. లెబనాన్ అధికారులు అమెరికా మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ప్రతిపాదనను పరిశీలిస్తున్న వేళ ఈ దాడులు చోటుచేసుకున్నాయి. అంతకుముందు ఉత్తర ఇజ్రాయెల్ సిజేరియా పట్టణంలోని ప్రధాని నెతన్యాహు ఇంటిపై దాడి జరిగిన విషయం తెలిసిందే. రెండు ఫ్లాష్ బాంబులతో దాడి చేయగా.. అవి ఇంటి గార్డెన్‌లో పేలినట్లు అధికారులు తెలిపారు. ఆ సమయంలో నెతన్యాహు, ఆయన కుటుంబ సభ్యులు ఇంట్లో లేరని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు అనుమానితులను అరెస్టు చేశామని, షిన్ బెట్‌తో కలిసి నిందితులను విచారిస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

# ఆప్‌లో చేరిన బీజేపీ మాజీ ఎమ్మెల్యే అనిల్



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో బీజేపీ మాజీ ఎమ్మెల్యే అనిల్ ఝా చేరారు. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆ పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఢిల్లీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే కైలాష్ గహ్లోట్ ఆప్‌కు రాజీనామా చేసిన తర్వాత ఈ సంఘటన జరిగింది. అనిల్ ఝా ఆప్‌లో చేరడాన్ని కేజ్రీవాల్ స్వాగతించారు. ఢిల్లీలోని పూర్వాంచల్ వర్గానికి చెందిన అతిపెద్ద నాయకులలో ఆయన ఒకరని కొనియాడారు. ఉత్తరప్రదేశ్, బీహార్‌కు చెందిన ఆ వర్గం ప్రజలు విద్య, ఉపాధి కోసం ఢిల్లీకి వస్తారని తెలిపారు. అయితే గత కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ఆ వర్గం ప్రజలను పట్టించుకోలేదని విమర్శించారు. తాను సీఎం అయ్యాక వారి జీవన పరిస్థితులు, కాలనీలను మెరుగుపరచడానికి అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. కాగా, నార్త్ వెస్ట్ ఢిల్లీలోని కిరారీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండుసార్లు బీజేపీ ఎమ్మెల్యేగా గెలిచిన అనిల్ ఝా, ఆ పార్టీ విధానాల పట్ల విసుగు చెందినట్లు తెలిపారు. అందుకే బీజేపీని వీడి ఆప్‌లో చేరినట్లు చెప్పారు. ఢిల్లీలోని పూర్వాంచల్ సంఘం కోసం పనిచేసిన వ్యక్తి అరవింద్ కేజ్రీవాల్ అని ప్రశంసించారు. ఆయన ప్రభుత్వం హయాంలో ప్రతి ఇంటికి తాగునీరు చేరిందని ఝా అన్నారు. ఢిల్లీ బీజేపీలోని కొందరు నేతలను చెడిన కుమారులుగా అభివర్ణించారు. ముసలి తండ్రి మాదిరిగా వ్యవహరిస్తున్న కేంద్ర బీజేపీ వారిని పట్టించుకోవడం లేదని విమర్శించారు.

# కోమా వార్తల నేపథ్యంలో బయటకు వచ్చిన ఇరాజ్ సుప్రీం లీడర్ ఖమేనీ



ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఆరోగ్యం క్షీణించినట్లు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఆయన ప్రస్తుతం కోమాలో ఉన్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అయితే, ఈ వార్తల నేపథ్యంలో ఖమేనీ తాజాగా బయటకొచ్చారు. ఇరాన్ రాయబారితో భేటీ అయిన ఫొటోను ఖమేనీ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. లెబనాన్‌లో ఇరాన్ రాయబారి మోజ్తాబా అమనితో భేటీ అయినట్లు పర్షియన్‌లో భాషలో పోస్టు పెట్టారు. ఈ మేరకు ఫొటోను కూడా షేర్ చేశారు. కాగా, గతంలో ఇజ్రాయెల్ జరిపిన పేజర్ పేలుళ్లలో అమని గాయపడిన విషయం తెలిసిందే. ఆ గాయాలనుంచి ప్రస్తుతం ఆయన కోలుకున్నారు. ఈ క్రమంలోనే ఆయన తన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని ఖమేనీకి వివరించారు. కాగా, 85 ఏళ్ల ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఆరోగ్యం విషమించడంతో ఆయన రెండో కుమారుడు మొజ్తబా ఖమేనీ ఆ దేశ తదుపరి నేతగా ఎన్నికైనట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయతుల్లా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నట్లు, మరణానికి ముందే పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు మీడియా కథనాలను బట్టి తెలిసింది. మరోవైపు, మొజ్తబా తన తండ్రి జీవించి ఉండగానే ఇరాన్ సుప్రీం లీడర్ పదవిని చేపట్టే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయతొల్లా డిమాండ్ మేరకు సెప్టెంబరు 26న ఇరాన్ నిపుణుల సభ సమావేశమై.. తన వారసుడి ఎన్నికను అత్యంత రహస్యంగా ఉంచాలని సభ్యులకు అయతుల్లా నుంచి ఆదేశాలు వెళ్లాయని మీడియా కథనాలు నివేదించాయి. ఈ క్రమంలో ఆయన ఇప్పుడు బయటకు రావడంతో ఖమేనీ ఆరోగ్యంపై స్పష్టత వచ్చినట్లైంది.

# మహాయుతికి మరాఠ్వాడా పరీక్ష!



ముంబై : మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో విజయం కోసం మహాయుతి, ఎంవీఏ కూటముల పోరాటం తుది అంకానికి చేరుకుంది. ముఖ్యంగా మరాఠ్వాడాలో మహాయుతి కూటమికి పరీక్ష ఎదురుకానుంది. వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర లేకపోవడం, మరాఠా రిజర్వేషన్ల అంశం, ప్రాంతీయ పార్టీలను చీల్చడం వంటివి అధికార కూటమికి ప్రతికూలంగా మారాయి. అయితే లడ్కీ బహిన్ వంటి సంక్షేమ పథకాలు, అయోధ్య రామాలయం వంటివాటిపై సానుకూలత కనిపిస్తున్నది. రాష్ట్ర జనాభాలో 28 శాతం ఉన్న మరాఠాలకు విద్య, ఉద్యోగాల్లో కోటా కోసం పోరాడుతున్న మనోజ్ జరాంగే పాటిల్ ఈ ప్రాంతానికి చెందినవారే. మరాఠా యువతలో ఆయనకు చెప్పుకోదగ్గ స్థాయిలో ఫాలోయింగ్ కనిపిస్తున్నది. బైక్‌లపై 'యోధ' పాటిల్ ఫొటోలతో కూడిన స్టిక్కర్లతో దూసుకెళ్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎవరికి ఓటు వేయాలో ఆయన స్పష్టంగా చెప్పలేదు. కానీ మరాఠాలకు రిజర్వేషన్లు ఇవ్వనివారిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. దీని ప్రభావం అధికార కూటమి బీజేపీ–శివసేన–ఎన్‌సీపీలపై ప్రతికూలంగా పడే అవకాశం ఉంది. ముఖ్యంగా మరాఠా యువతలో అధికార మహాయుతి కూటమిపై ఆగ్రహం స్పష్టంగా కనిపిస్తున్నది. అయితే, మరాఠా నేతలు అన్ని పార్టీల్లోనూ ఉన్నందువల్ల వీరి ఓట్లు చీలిపోయే అవకాశం ఉందని కొందరు చెప్తున్నారు. కరువు పీడిత ప్రాంతంలో పత్తి, సోయాబీన్ వంటి పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ప్రస్తుత మహాయుతి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వీరు ప్రశంసిస్తున్నారు. మహిళలకు నగదు బదిలీ పథకం ప్రయోజనకరంగా ఉందంటున్నారు. ప్రైవేట్ ఉద్యోగి సునీల్ గైక్వాడ్ మాట్లాడుతూ, అయోధ్యలో రామాలయం నిర్మాణం, జమ్ము కశ్మీరుకు ప్రత్యేక హోదాను కల్పించిన అధికరణ 370 రద్దు వంటివాటివల్ల తాను బీజేపీకి గట్టి మద్దతుదారుగా మారానని చెప్పారు. అయితే, ఓ రైతుగా తాను చాలా ఇబ్బందులు పడుతున్నానన్నారు. సోయాబీన్‌కు లభించిన ధర చాలా తక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

# రష్యాకు లక్ష ఉత్తర కొరియా బలగాలు!



సియోల్ : తన మిత్రదేశమైన రష్యాకు మరిన్ని బలగాలను పంపడానికి ఉత్తర కొరియా నిర్ణయించింది. ఉక్రెయిన్‌తో రష్యా జరుపుతున్న యుద్ధంలో సహాయంగా లక్ష బలగాలను ఆ దేశానికి పంపేందుకు ఆ దేశ అధినేత కిమ్ అంగీకారం తెలిపారని తెలిసింది. దశలవారీగా వీరిని పంపనున్నట్టు సమాచారం. ఇప్పటికే రష్యాకు 15 వేల మంది ఉత్తరకొరియా సైనికులకు కిమ్ పంపారు. దీనిపై పొరుగుదేశమైన దక్షిణ కొరియా, అమెరికా అభ్యంతరాలు చెప్తున్నా ఆయన లెక్కచేయడం లేదు. కిమ్ చర్యలతో ఉక్రెయిన్, మిత్రదేశాలు ఉలిక్కిపడుతున్నాయి. ఈ చర్య ఇండో పసిఫిక్ రీజియన్‌పై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తమవుతున్నది. దక్షిణ కొరియాలో సరిహద్దు గ్రామమైన డాంగ్సన్ ప్రజలు పొరుగుదేశం దాడులకు భీతావహులవుతున్నారు. ఇంతకీ వారు ఎదుర్కొంటున్నది తుపాకి దాడులో, బాంబు దాడులో కాదు. శబ్ద దాడులు. వినడానికి ఇది ఆశ్చర్యకరంగా ఉన్న పొరుగున ఉన్న ఉత్తర కొరియా నుంచి వస్తున్న అతి తీవ్ర శబ్దాలకు వీరి కర్ణభేరీలు పగిలపోతున్నాయి. బాబోయ్ ఈ శబ్దం భరించలేం అంటూ ఇంటి తలుపులు తీసి బయటకు రావడానికే భయపడిపోతున్నారు. న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం ఇటీవల అమెరికా, దక్షిణ కొరియా సైనిక విన్యాసాలపై ఆగ్రహంతో ఉన్న ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ 'సౌండ్ బాంబింగ్'తో వినూత్న తరహాలో దాడి చేయాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా బాంబులు, మెటాలిక్ గ్రైండింగ్, ఫిరంగుల శబ్దాలను రికార్డు చేసి వాటిని భారీ లౌడ్‌స్పీకర్ల ద్వారా సరిహద్దు గ్రామమైన డాంగ్సన్ ప్రజలకు వినిపిస్తున్నారు. ఇటీవల చెత్త బెలూన్ల దాడితో హడలెత్తించిన కిమ్ ఈ విధంగా మరో దుష్ట సంప్రదాయానికి తెరతీశారు. ఈ భారీ శబ్దాలతో తాము ఈ ఏడాది జూలై నుంచి తీవ్ర నిద్రలేమితో పాటు తలనొప్పి, ఒత్తిడితో బాధపడుతున్నామని, తమ గ్రామంలోని జంతువులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని వారు వాపోయారు. బాంబులు వేయకుండానే వారు విధ్వంసం సృష్టిస్తున్నారని ఒక గ్రామస్తుడు వాపోయాడు. తమ గ్రామంలో అతి తక్కువ మంది జనాభా ఉన్నారని, అందులో వృద్ధులు ఎక్కువగా ఉన్నారని, అందుకే తమ బాధను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించాడు.

# దీర్ఘశ్రేణి హైపర్‌సానిక్ క్షిపణి పరీక్ష సక్సెస్



న్యూఢిల్లీ : దీర్ఘ శ్రేణి హైపర్‌సానిక్ క్షిపణి పరీక్షను భారత్ తొలిసారి ఆదివారం విజయవంతంగా పరీక్షించింది. తద్వారా ఈ సాంకేతికత కలిగిన అతికొద్ది దేశాల సరసన నిలిచింది. గగనతల రక్షణ వ్యవస్థలను దాటుకొని అత్యంత వేగంతో లక్ష్యాలను ఛేదించగలగడం ఈ క్షిపణి ప్రత్యేకత. ఒడిశా తీరప్రాంతంలో చేపట్టిన లాంగ్‌రేంజ్ 'హైపర్‌సానిక్' క్షిపణి టెస్ట్ ఫ్లైట్ సక్సెస్ అయ్యిందని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఆదివారం ప్రకటించారు. మిస్సైల్‌ను అభివృద్ధి చేసిన డీఆర్‌డీవో సైంటిస్టులను అభినందించారు. ఈ విజయం అత్యంత క్లిష్టమైన, అధునాతన మిలటరీ టెక్నాలజీ కలిగిన దేశాల సరసన భారత్‌ను నిలిపిందని అన్నారు. అణ్వాయుధాల్ని, శక్తివంతమైన బాంబుల్ని ఈ మిస్సైల్స్‌తో ప్రయోగిస్తారు. ఈ క్షిపణిని హైదరాబాద్‌లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మిస్సైల్ కాంప్లెక్స్‌లో రూపొందించారు. హైపర్‌సానిక్ క్షిపణులు ధ్వని వేగం (మ్యాక్ 5–గంటకు 1,220 కిలోమీటర్ల) కంటే ఐదు రెట్ల వేగంతో ప్రయాణించగలవు. అంటే గంటకు 6,250 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లగలవు. కొన్ని అడ్వాన్స్‌డ్ క్షిపణులు గంటకు 24,140 కిలోమీటర్ల వేగంతోనూ ప్రయాణించగలవు. అంత మెరుపువేగంలో కూడా ఇవి శత్రు రాడార్‌లు, గగనతల రక్షణ వ్యవస్థలకు దొరక్కుండా దిశను మార్చుకోగలవు.

# మణిపూర్‌లో బీరెన్ సింగ్ ప్రభుత్వానికి షాక్..



ఇంఫాల్: మణిపూర్‌లో బీజేపీకి మిత్రపక్షమైన నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) షాక్ ఇచ్చింది. సీఎం బీరెన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించింది. రాష్ట్రంలో జాతి హింసను నియంత్రించడంలో, సాధారణ పరిస్థితిని పునరుద్ధరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించింది. కాన్రాడ్ సంగ్మా నేతృత్వంలోని ఎన్‌పీపీ ఆదివారం ఈ మేరకు బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు లేఖ పంపింది. 'బీరెన్ సింగ్ నేతృత్వంలోని మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభాన్ని పరిష్కరించడంలో, సాధారణ స్థితిని పునరుద్ధరించడంలో పూర్తిగా విఫలమైందని మేం గట్టిగా భావిస్తున్నాం. ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలో బీరెన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వానికి తక్షణమే అమలులోకి వచ్చేలా మద్దతును ఉపసంహరించుకోవాలని నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) నిర్ణయించింది' అని అందులో పేర్కొంది. కాగా, మణిపూర్‌లో ఏడాదిపైగా మైతీ, కుకీ జాతుల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. వందల సంఖ్యలో మరణించగా వేల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. తాజాగా మైతీ వర్గానికి చెందిన మహిళలు, పిల్లలతో సహా ఆరుగురిని కిడ్నాప్ చేసిన కుకీ మిలిటెంట్లు దారుణంగా హత్య చేశారు. ఈ నేపథ్యంలో మైతీ వర్గం ప్రజలు భారీ నిరసన చేపట్టారు. సీఎం బీరెన్ సింగ్ నివాసంతోపాటు మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లపై ఆందోళనకారులు దాడులు చేశారు. మరోవైపు మణిపూర్‌లో తాజా హింస నేపథ్యంలో సంక్షోభం తీవ్రమవుతున్నది. దీంతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్నారు. ఆదివారం ఢిల్లీలో సీనియర్ అధికారులతో సమావేశమయ్యారు. మణిపూర్‌లో శాంతి భద్రతలను సమీక్షించారు. సోమవారం కూడా హోం మంత్రిత్వ శాఖలోని సీనియర్ అధికారులతో అమిత్ షా మరోసారి సమావేశమవుతారు.

# రావణకాష్టంలా మణిపూర్

ఇంఫాల్ : ఈశాన్య రాష్ట్రం మణిపూర్ రావణకాష్టంలా రగులుతున్నది. జాతుల మధ్య వైరంతో ఏడాదిన్నరగా అట్టుడుకుతున్నది. అయినప్పటికీ ప్రధాని నరేంద్రమోదీ నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హింసాత్మక ఘటనలతో రాష్ట్రంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉంటే.. ప్రధాని మాత్రం విదేశీ పర్యటనల్లో ఉన్నారని విపక్షాలు మండిపడుతున్నాయి. ఇప్పటివరకూ రాష్ట్రంలో కనీసం ఒక్కసారి కూడా ప్రధాని పర్యటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మణిపూర్‌పై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఇది తేటతెల్లం చేస్తున్నదని ఆరోపిస్తున్నాయి. మిలిటెంట్లు బందీలుగా పట్టుకుపోయిన ఆరుగురు మైతీలు మృతదేహాలుగా నదిలో తేలడంతో మణిపూర్‌లో మళ్లీ తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఆగ్రహంతో ఉన్న బాధితులు శనివారం మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లు, ఆస్తులపై దాడి చేశాయి. ఒక మూక తీవ్ర ఆగ్రహంతో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్, మంత్రులు సపం రంజన్, ఎల్ సుసీంద్రో సింగ్, వై కఖేంచంద్‌లతో పాటు బీజేపీ ఎమ్మెల్యేలు సపమ్ కుంజాకెసోర్, జోయ్‌కిషన్ సింగ్, మరికొందరి ప్రజాప్రతినిధుల ఇళ్లపై దాడులు చేశారు. ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా ఇంఫాల్‌లో నిరవధిక కర్ఫ్యూను విధించింది. ఏడు జిల్లాల్లో మొబైల్ సర్వీస్‌లు, ఇంటర్నెట్‌ను నిలిపివేసింది. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు రాజీనామా చేసే యోచనలో ఉన్నట్టు తెలిసింది. టీ రబీంద్రో, టీహెచ్ రాధేశ్యామ్, పావోనమ్ బ్రొజెన్‌లు రాజీనామా చేస్తారని ప్రచారం జరుగుతున్నది. అలాగే తనతో పాటు మిగిలిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చేస్తారని ఆ పార్టీ ఎమ్మెల్యే కీషామ్ మేఘచంద్ర ఆదివారం తెలిపారు.




# నిధులివ్వకపోతే మార్పుల్ని కట్టడి చేయలేం

బాకు: అభివృద్ధి చెందుతున్న దేశాలు వాతావరణ విపరిణామాలను ఎదుర్కొనేందుకు సన్నద్ధమవ్వాలంటే దానికి తగ్గ నిధుల్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చెందిన దేశాలు సమకూర్చకుండా అసాధ్యమని భారత్ పేర్కొంది. ఈ మేరకు బాకు వేదికగా కాప్29 సదస్సులో మరోసారి గట్టిగా గళం వినిపించింది. అంశాన్ని తీవ్రంగా తీసుకుని చర్చించకపోవడాన్ని నిలదీసింది. కార్యాచరణకు సంబంధించిన ఒక ప్లీనరీ సందర్భంగా శనివారం భారత్ తరఫు చర్చల ప్రతినిధి నీలేశ్ శా ఒక ప్రకటన చేశారు. "గ్రీన్‌హౌస్ ఉద్గారాలను అగ్రదేశాలే ఎక్కువగా వెలువరిస్తున్నాయి. ఎక్కువ వనరులున్న ఆ దేశాలు.. వాటిపై చర్యల విషయంలో స్పందించే దక్షత కలిగిఉన్నాయి. కానీ ఆ బాధ్యత నెరవేర్చడాన్ని అవి వాయిదా వేస్తున్నాయి. లక్ష్యాలను మార్చుకుంటూనే ఉన్నాయి. వారం రోజులుగా జరుగుతున్న చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. మా ప్రమేయం లేని కారణాలతో వాతావరణ మార్పుల పెను ప్రమాదాన్ని మేం ఎదుర్కోవాల్సి వస్తోంది. వీటిని ఎదుర్కొనేందుకు కావాల్సిన సామర్థ్యం వర్ధమాన దేశాలకు లేదు. ప్రత్యేక అవసరాలు, పరిస్థితులకు తగ్గట్టు వాతావరణ లక్ష్యాలు నిర్ణయించుకునే హక్కు మాకు ఉండాలి. మాకు సహాయం అందించాలే గానీ శిక్షించకూడదు. రెండు విధాలా మాలాంటి దేశాలే నలిగిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో అగ్రరాజ్యాలు తక్షణం, గట్టి చర్యలతో ముందుకు రావాలి" అని కోరారు.

# అమరావతి మాజీ ఎంపీ

## నవనీత్ రాణాపై దాడికి యత్నం..!

అమరావతి మాజీ ఎంపీ, నటి నవనీత్ రాణాపై పలువురు దాడికి యత్నించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా అమరావతి జిల్లా దరియాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో అల్లరి మూకలు దాడికి యత్నించడంతో పాటు కుర్చీలను విరగొట్టారు. ఈ ఘటనపై ఖల్లార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకుంది. ప్రచార కార్యక్రమం ఈ నెల 18తో ముగియనున్నది. దాంతో ఆమె దరియాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఖల్లార్‌పూర్ గ్రామంలో యువ స్వాభిమాన్ అభ్యర్థి రమేశ్ బండిలే మద్దతుగా ప్రచారం నిర్వహించారు. నవనీత్ రాణా ప్రసంగిస్తున్న సమయంలో ఆమెకు వ్యతిరేకంగా పలువురు నినదించారు. అయితే, ప్రచారసభలో ప్రసంగించిన అనంతరం వేదికపై నుంచి కిందకు రాగానే తనపై కుర్చీలు విసిరేందుకు కొందరు యత్నించారని నవనీత్ రాణా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రసంగానికి అడ్డు తగులుతూ గందరగోళం సృష్టించారని ఆరోపించారు.

అయితే, వారంతా ఓ వర్గానికి చెందిన వారని.. తనను దూషిస్తూ దాడికి యత్నించారని.. ఉమ్మివేశారన్నారు. తనను గన్‌మెన్స్ కాపాడి తీసుకువచ్చారన్నారు. ఈ క్రమంలో గన్‌మెన్‌లలో ఒకరికి గాయాలైనట్లు సమాచారం. కుర్చీ విసిరడంతో గాయమైనట్లు తెలుస్తున్నది.

# హెజ్‌బొల్లాకు మరో ఎదురుదెబ్బ.. కీలక ప్రతినిధి హతం!

హెజ్‌బొల్లాకు మరో ఎదురుదెబ్బ! లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో హెజ్‌బొల్లా ప్రధాన ప్రతినిధి మహమ్మద్ అఫిఫ్ మృతి చెందినట్లు సంబంధిత వర్గాలు ఓ వార్తాసంస్థకు వెల్లడించాయి. ఇటీవలి కాలంలో సెంట్రల్ బీరుట్‌పై టెల్‌అవీవ్ సేనలు దాడి చేయడం ఇదే మొదటిసారి. మరోవైపు.. గాజాలో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 12 మంది మరణించినట్లు పాలస్తీనా వైద్యాధికారులు తెలిపారు. మహమ్మద్ అఫిఫ్ అనేక సంవత్సరాలుగా హెజ్‌బొల్లా మీడియా వ్యవహారాల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇటీవలి కాలంలో హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్ తన దాడులను ఉద్ధృతం చేయడం, సంస్థ అధిపతి హసన్ నస్రల్లాను హతమార్చడం వంటి పరిణామాల అనంతరం బాహ్యప్రపంచంలో ఎక్కువగా కనిపించారు. ఇదిలా ఉండగా.. మిలిటెంట్లకు బలమైన స్థావరంగా ఉన్న బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాలపైనా ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు విరుచుకుపడ్డాయి. లెబనాన్ అధికారులు అమెరికా మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ప్రతిపాదనను పరిశీలిస్తున్న వేళ ఈ దాడులు చోటుచేసుకున్నాయి. అంతకుముందు ఉత్తర ఇజ్రాయెల్ సిజేరియా పట్టణంలోని ప్రధాని నెతన్యాహు ఇంటిపై దాడి జరిగిన విషయం తెలిసిందే. రెండు ఫ్లాష్ బాంబులతో దాడి చేయగా.. అవి ఇంటి గార్డెన్‌లో పేలినట్లు అధికారులు తెలిపారు. ఆ సమయంలో నెతన్యాహు, ఆయన కుటుంబ సభ్యులు ఇంట్లో లేరని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు అనుమానితులను అరెస్టు చేశామని, షిన్ బెట్‌తో కలిసి నిందితులను విచారిస్తున్నట్లు పోలీసులు చెప్పారు.



# రాత్రిపూట నీళ్లతో ఈ పదార్థాన్ని తాగితే మధుమేహం దరిచేరదు..!

మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటే, మీరు రక్తంలో చక్కెరను నియంత్రించాలనుకుంటే, తినడం మరియు త్రాగడం గురించి నిరంతరం ఒత్తిడికి గురవుతారు డైట్ మరియు ఎక్సర్‌సైజ్ రెండింటిపైనా శ్రద్ధ వహించాలి. లవంగం ఆయుర్వేద మూలిక అయిన మధుమేహంలో రక్తంలో చక్కెర స్థాయి నిరంతరం ఎక్కువగా ఉంటే లవంగం నీటిని నివారణగా ఉపయోగించాలి. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మధుమేహం అనేది ఒక తాపజనక వ్యాధి. రాత్రిపూట లవంగం నీరు త్రాగడం వల్ల మధుమేహం కారణంగా అధిక శరీర బరువు తగ్గుతుంది, ఈ సందర్భంలో, లవంగం నీటిని రాత్రిపూట త్రాగడం వల్ల జీవక్రియ పెరుగుతుంది మరియు కొవ్వు వేగంగా కరిగిపోతుంది. దీనివల్ల బరువు తగ్గడంతోపాటు మధుమేహం అదుపులో ఉంటుంది. లవంగాలలో యాంటీ బాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. డయాబెటిక్ పేషెంట్లలో రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది, దీని వలన వారు చాలా త్వరగా జబ్బు పడటం మొదలు పెడతారు లవంగం నీరు తాగడం వల్ల సహజంగా రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ప్రతిరోజూ రాత్రిపూట లవంగం నీటిని తాగడం వల్ల జీర్ణవ్యవస్థ బలపడుతుంది. ఇది కడుపు ఉబ్బరం, మలబద్ధకం, హైపర్‌యాసిడిటీ వంటి సమస్యలను పరిష్కరిస్తుంది. డయాబెటిక్ పేషెంట్లలో ఈ జీర్ణ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి.



# నిద్రపోతున్నప్పుడు కాళ్లలో నరాలు లాగుతున్నాయా?

శరీరంలో సోడియం, పొటాషియం లేదా కాల్షియం లోపం, హిమోగ్లోబిన్ లేదా శరీరంలో డీహైడ్రేషన్ ఏర్పడినప్పుడు అనారోగ్య సిరలు ఏర్పడతాయి. దీన్ని ఎలా పరిష్కరించాలో ఇక్కడ ఉంది. కాళ్లను సున్నితంగా సాగదీసి మడవండి: నిద్రపోతున్నప్పుడు హఠాత్తుగా కాళ్లలోని నరాలు బిగుతుగా మారితే ప్రభావితమైన కాళ్లను మెల్లగా చాచి మడవండి. ఇలా చేయడం వల్ల మీ కాళ్లలోని నరాలు రిలాక్స్ అవుతాయి మరియు నొప్పి తగ్గుతుంది. వేడి లేదా చల్లటి మసాజ్: రాత్రి సమయంలో కాళ్లు లాగినప్పుడు నొప్పిగా ఉంటుంది. అప్పుడు, ప్రభావిత ప్రాంతాలను వేడి లేదా ఐస్ ప్యాక్‌లతో మసాజ్ చేయండి. ఇది వాపు మరియు నొప్పిని తగ్గిస్తుంది. దీని కోసం మీరు వేడి నీటి సంచిని ఉపయోగించవచ్చు. వ్యాయామం: రాత్రి భోజనం చేసిన తర్వాత నేరుగా పడుకోకండి, కాసేపు నడవడం లేదా మీ కాళ్లను సాగదీయడం లేదా మడతపెట్టడం ద్వారా వ్యాయామం చేయండి.

ఇది రాత్రిపూట మీ నరాలకు విశ్రాంతినిస్తుంది మరియు మీకు ప్రశాంతమైన నిద్రను అందిస్తుంది. నీరు: సాధారణంగా శరీరంలో నీటి కొరత ఉన్నప్పుడు వెరికోస్ వెయిన్స్ వస్తాయి. కాబట్టి, నిద్రపోయే ముందు పుష్కలంగా నీరు త్రాగాలి. దాహంతో నిద్ర పోకండి. వారానికోసారి మంచినీళ్లు తాగడం వల్ల కూడా మేలు జరుగుతుంది. ఎలివేట్: నిద్రపోతున్నప్పుడు వీలైనంత సూటిగా పడుకోవద్దు. ఇది కాలులోని నరాలను లాగుతుంది. కాబట్టి, మీ కాళ్లను కొంచెం ఎత్తులో ఉంచడం వల్ల నరాలు విశ్రాంతి పొందుతాయి

# విటమిన్ డి లోపం ఉందని తెలిపే సంకేతాలు

మన శరీరం యొక్క మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి విటమిన్ డి అవసరం. ఇది రక్తంలో కాల్షియం స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఎముకల ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఎముకల నిర్మాణం మరియు కణజాల ఆరోగ్యానికి కాల్షియం మరియు భాస్వరం యొక్క శోషణకు సహాయపడుతుంది. ఇది మాత్రమే కాదు, ఇది మన శరీరంలోని నాడీ వ్యవస్థ, రోగనిరోధక వ్యవస్థ, కండరాల వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి దోహదపడుతుంది. మన శరీరంలో విటమిన్ డి లోపిస్తే, మన రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. ఇది నిరాశ మరియు ఆందోళన వంటి అనేక లక్షణాలను ఇస్తుంది. మీ శరీరంలో విటమిన్ డి తక్కువగా ఉందని సూచించే సాధారణ లక్షణాలు మరియు సంకేతాలు ఇక్కడ ఉన్నాయి. తరచుగా వచ్చే వ్యాధులు: విటమిన్ డి లోపం ఉన్నవారిలో రోగనిరోధక శక్తి బలహీనంగా ఉంటుంది. మీరు తరచుగా అనారోగ్యానికి గురవుతుంటే, చిన్నపాటి ఇన్‌ఫెక్షన్‌లతో అనారోగ్యానికి గురవుతుంటే, మీ శరీరంలో విటమిన్ డి లోపం ఉందని అర్థం. విటమిన్ డి లోపం వల్ల కూడా కొందరికి తరచుగా



జ్వరం వస్తుంది. అలసట: విటమిన్ డి లోపం అలసట మరియు అలసట వంటి లక్షణాలను కలిగిస్తుంది. విటమిన్ డి సప్లిమెంట్లను తీసుకునేవారిలో అలసట తగ్గుతుందని కొన్ని అధ్యయనాలు కనుగొన్నాయి. డిప్రెషన్ మరియు ఆందోళన: విటమిన్ డి లోపాన్ని తగ్గించడం లేదా విటమిన్ డి సప్లిమెంట్లను తీసుకోవడం వల్ల డిప్రెషన్ తగ్గుతుందా అనే దానిపై పరిశోధన కొనసాగుతోంది. విటమిన్ డి లోపం ఉన్నవారిలో డిప్రెషన్ ఎక్కువగా ఉన్నట్లు అనేక అధ్యయనాలు కనుగొన్నాయి. వెన్నునొప్పి: తగ్గిన కండరాల బలం మీ వెనుక మరియు మెడ కండరాలపై మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. ఇది వెన్నునొప్పికి దారి తీస్తుంది. విటమిన్ డి సరైన కండరాల పనితీరుకు అవసరం. విటమిన్ డి లోపం ఉన్నవారిలో బలహీనత, నొప్పి, కండరాల ఒత్తిడి వంటి లక్షణాలు కనిపిస్తాయి. కాల్షియం శోషణకు మరియు బలమైన, దృఢమైన ఎముకలను నిర్వహించడానికి విటమిన్ డి అవసరం. విటమిన్ డి లోపం వల్ల ఎముకలు మృదువుగా ఉంటాయి. దీనివల్ల ఎముకల సాంద్రత తగ్గుతుంది. బోలు ఎముకల వ్యాధి మరియు ఎముక పగుళ్లు పెరిగే ప్రమాదం. కొత్త జుట్టు పెరుగుదలతో సహా జుట్టు ఆరోగ్యంలో విటమిన్ డి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విటమిన్ డి లోపం జుట్టు పెరుగుదలను తగ్గిస్తుంది. ఇది జుట్టు రాలడానికి కూడా కారణమవుతుంది. విటమిన్ డి లోపం వల్ల బరువు పెరుగుతారు. ఊబకాయం ఉన్న వ్యక్తులు, అదనపు కొవ్వు కణాలు కలిగి ఉండటం కూడా విటమిన్ డి లోపానికి సూచన. కొవ్వు కణాలు విటమిన్లను నిల్వ చేస్తాయి. అయినప్పటికీ, విటమిన్లు రక్తప్రవాహంలోకి తగినంతగా విడుదల చేయబడవు. శస్త్రచికిత్స లేదా గాయం తర్వాత మచ్చ కూడా ఆలస్యంగా విటమిన్ డి లోపాన్ని సూచిస్తుంది.

విటమిన్ డి గాయం నయం ప్రక్రియలో కొత్త చర్మం ఏర్పడటానికి అవసరమైన సమ్మేళనాల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఇన్ఫ్లమేషన్‌ను నియంత్రించడంలో మరియు ఇన్‌ఫెక్షన్‌లతో పోరాడడంలో విటమిన్ డి పాత్ర పోషిస్తుంది. విటమిన్ డి చర్మం యొక్క రోగనిరోధక వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. తామర చర్మం యొక్క వాపు, చికాకు మరియు వాపుకు కారణమవుతుంది. విటమిన్ డి మన శరీరంలోని ఎముకలు, కండరాలు, నరాలు మరియు రోగనిరోధక వ్యవస్థకు మేలు చేసే ముఖ్యమైన పోషకం. మీ శరీరంలో పై సంకేతాలు లేదా లక్షణాలు ఏవైనా ఉంటే, నిపుణుడిని సంప్రదించి విటమిన్ డి పరీక్ష చేయించుకోండి.

# పళ్ళు తోముకునే ముందు

## నీరు త్రాగడం ఆరోగ్యమేనా!

సాధారణంగా మనమందరం ఉదయాన్నే ఇంటి పని ముగించుకుని, బ్రష్ చేసి, అల్పాహారం తీసుకున్న తర్వాత నిద్రలేస్తాము. కానీ కొందరు మాత్రం ఉదయం లేవగానే ఒకటి రెండు గ్లాసుల నీళ్లు తాగుతుంటారు. కాబట్టి మీరు పళ్ళు తోమకుండా నీరు త్రాగితే ఏమి జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? రోజూ బ్రష్ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. పళ్లు తోముకోవడం వల్ల మన నోరు శుభ్రంగా ఉంటుంది. ఉదయాన్నే కాదు, రాత్రి పడుకునే ముందు కూడా బ్రష్ చేసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఎందుకంటే రోజుకు రెండు సార్లు పళ్ళు తోముకోవడం వల్ల అనేక వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చు. కానీ మనలో చాలామంది పళ్ళు తోముకునే ముందు. అంటే ఖాళీ కడుపుతో నీళ్లు తాగడం. ఇది చాలా మంచి పద్ధతి అని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇటీవలి అధ్యయనాల ప్రకారం.. పళ్లు తోముకునే ముందు ఒక గ్లాసు నీరు తాగడం వల్ల మీ శరీరంపై సానుకూల ప్రభావం చూపుతుంది. చాలా మంది ఉదయాన్నే ఇంటి పనులు ముగించుకుని పళ్లు తోముకుని టీ, కాఫీలు తాగుతూ ఉంటారు. చాలా మంది రోజువారీ జీవితం ఇలాగే ఉంటుంది. కానీ కొందరు మాత్రం పళ్లు తోముకునే ముందు టీ లేదా కాఫీ తాగి రోజును ప్రారంభిస్తారు. కానీ అది మీ ఆరోగ్యానికి మంచిది కాదు. టీ, కాఫీలు తాగి పళ్లు తోమకుండా తింటే దంతాల ఎనామిల్ చెడిపోతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఏ కారణం చేతనైనా పళ్ళు తోమకుండా కాఫీ, టీలతో కూడిన ఆహారం తీసుకోకండి. కానీ మీరు ఒక గ్లాసు లేదా రెండు గ్లాసుల నీరు మాత్రమే త్రాగవచ్చు. దీని వల్ల మీకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు. ఉదయాన్నే పళ్లు తోముకునే ముందు ఎలాంటి ఆహారం లేదా పానీయాలు తీసుకోకూడదనేది నిజం. కానీ పళ్లు తోముకునే ముందు నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిదని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని వల్ల మీకు ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయో ఇప్పుడు చూద్దాం. ఉదయం నిద్ర లేవగానే ఖాళీ కడుపుతో నీళ్లు తాగితే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. పళ్ళు తోముకునే ముందు నీళ్లు తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ తొలగిపోతాయని మీకు తెలుసా? నీరు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అంతే కాకుండా, ఈ అభ్యాసం కొన్ని రకాల ఇన్ఫెక్షన్లను కూడా నయం చేస్తుందని చెప్పబడింది. ఉదయం పళ్లు తోముకునే ముందు నీళ్లు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అంతే కాకుండా ఖాళీ కడుపుతో నీళ్లు తాగితే చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. దీంతో మీ చర్మం మెరుస్తుంది. కాబట్టి పళ్లు తోముకునే ముందు నీళ్లు ఎక్కువగా తాగవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. చాలా మందికి మలబద్ధకం, ఊబకాయం, మలబద్ధకం, అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు ఉన్నాయి. అయితే పొద్దున్నే పళ్లు తోముకునే ముందు వేడినీళ్లు తాగితే ఎన్నో లాభాలున్నాయి. ఇది మీ నోటిని శుభ్రంగా ఉంచుతుంది. పళ్లు తోమకుండా నీళ్లు తాగితే నోటిలోకి బ్యాక్టీరియా వచ్చే అవకాశం ఉండదు. మరియు బ్యాక్టీరియా మీ దంతాల మీద నిర్మించదు. ఈ అభ్యాసం దంత క్షయం నుండి మిమ్మల్ని కాపాడుతుంది. కొందరికి నోటి దుర్వాసన ఉంటుంది. అలాంటి వారు నలుగురి మధ్య మాట్లాడేందుకు కూడా సిగ్గుపడతారు. ఈ రకమైన నోటి దుర్వాసన సమస్యతో బాధపడేవారికి పళ్ళు తోముకునే ముందు నీరు త్రాగడం మంచిది. ఇది నోటి దుర్వాసనను చాలా వరకు తగ్గిస్తుంది. కొందరికి నోరు ఎప్పుడూ పొడిబారుతుంది. ఎందుకంటే నోటిలో లాలాజలం స్రవించదు. కానీ నోరు పొడిబారడం వల్ల నోటి దుర్వాసన



వస్తుంది. ఈ సమస్య ఉన్నవారు ఉదయాన్నే నిద్రలేచి పళ్లు తోముకోకుండా ఒక గ్లాసు వేడినీళ్లు తాగితే నోటి దుర్వాసన పూర్తిగా పోతుంది. కొన్ని అలవాట్లు ఆసుపత్రికి వెళ్లకుండా నిరోధించడంలో సహాయపడతాయి. కాబట్టి ఉదయం పళ్లు తోముకునే ముందు ఒక గ్లాసు నీళ్లు తాగండి. అలాగే వాకింగ్, జాగింగ్, వ్యాయామం, యోగా వంటివి చేయాలి. ఈ పద్ధతులు మీ శరీరాన్ని ఫిట్‌గా, ఆరోగ్యంగా మరియు చురుకుగా ఉంచడంలో సహాయపడతాయి. పళ్లు తోమకుండా నీళ్లు తాగాలని అనిపించకపోతే ముందుగా ఆయిల్ పుల్లింగ్ చేసి తర్వాత నీళ్లు తాగండి. ఈ ఆయిల్ పుల్లింగ్ దంతాల సున్నితత్వం నుండి ఉపశమనం కలిగిస్తుంది. అలాగే నోటిలోని చెడు బ్యాక్టీరియా పూర్తిగా తొలగిపోయి నోటి దుర్వాసన తగ్గుతుంది. ఇది మీ దంతాల ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను మీ నోటిలో వేసి మీ దంతాల మీద రుద్దండి. అయితే వెంటనే ఉమ్మి వేయకూడదు.

# అధిక ప్రోటీన్ కోసం తప్పకుండా తినండి.!





శరీరాన్ని ఆరోగ్యంగా మరియు చురుకుగా ఉంచడానికి, ఇతర పోషకాలతో పాటు ప్రోటీన్ కూడా అవసరం. దీని లోపం వల్ల అలసట, బలహీనత, జుట్టు రాలడం, రోగనిరోధక శక్తి బలహీనపడటం, విపరీతమైన ఆకలి, చర్మం పొడిబారడం మొదలైన లక్షణాలు శరీరంలో ఎప్పటికప్పుడు కనిపించడం ప్రారంభిస్తాయి. శాకాహారులు ప్రోటీన్ లోపంతో బాధపడే అవకాశం ఉంది.

ఎందుకంటే మాంసాహారులు ప్రోటీన్ యొక్క ఉత్తమ వనరుగా పరిగణించబడతారు. అటువంటి పరిస్థితిలో, శాఖాహారులు వారి ఆహారంలో చీజ్ మరియు టోఫును చేర్చుకోవడం మంచిది. తోఫులో పోషకాలు: 100 గ్రాముల టోఫులో దాదాపు ఎనిమిది గ్రాముల ప్రోటీన్లు ఉంటాయని, అలాగే 100 గ్రాముల టోఫులో 65 కేలరీలు మాత్రమే ఉంటాయని డాక్టర్ అమిత్ కుమార్ చెప్పారు. టోఫులో ఉండే సూక్ష్మపోషకాల గురించి మాట్లాడితే, 100 గ్రాముల టోఫులో 7mg సోడియం, 121 mg పొటాషియం మరియు 0.3 గ్రా ఫైబర్ ఉన్నాయి. దీనితో పాటు, ఇందులో 35 శాతం కాల్షియం, 30 శాతం ఐరన్ మరియు 7 శాతం మెగ్నీషియం కూడా ఉన్నాయి. టోఫు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు– టోఫుని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండెకు మేలు జరుగుతుందని, ఇది ధమనులను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది మరియు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో టోఫు ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది, ఇందులోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు శరీరంలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. టోఫు తీసుకోవడం కూడా బరువు నిర్వహణలో సహాయపడుతుంది. ఇందులోని తక్కువ క్యాలరీ కంటెంట్ మరియు అధిక ప్రొటీన్ బరువు తగ్గడానికి ఆదర్శవంతమైన ఎంపిక. ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో టోఫు సహాయపడుతుంది,

ఇది బోలు ఎముకల వ్యాధి వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. టోఫు యొక్క ఇతర ప్రయోజనాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడం మరియు మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం. ఇందులోని ఫైబర్ జీర్ణక్రియ ప్రక్రియను సులభతరం చేస్తుంది, అయితే ఇందులోని పోషకాలు మెదడు పనితీరును ఉత్తేజపరిచేందుకు సహాయపడతాయి.

# గర్భిణీలు తప్పకుండా

## తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు



మామూలుగా స్త్రీలు గర్భిణిగా ఉన్నప్పుడు ఎన్నో రకాల జాగ్రత్తలు పాటించాలని వైద్యులు చెబుతూ ఉంటారు. కొన్ని రకాల ఆహార పదార్థాలు కచ్చితంగా తీసుకోవాలని మరికొన్ని తీసుకోకూడదని చెబుతూ ఉంటారు. మరి గర్భిణీ స్త్రీలు తప్పకుండా తినాల్సిన ఆహార పదార్థాలు ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. గర్భధారణ సమయంలో స్త్రీల శరీరానికి జింక్ ఎంతో అవసరమైన ఖనిజాలలో ఒకటి. జింక్ తల్లి, పెరుగుతున్న బిడ్డ ఆరోగ్యానికి చాలా చాలా అవసరం. ఇవి శిశువు శారీరక ఎదుగుదలకు, మెదడు ఆరోగ్యానికి ఎంతో అవసరం. గర్భధారణ సమయంలో రోజుకు జింక్ ను 12 మి.గ్రా తీసుకోవాలట. రోగనిరోధక శక్తి, జీర్ణక్రియ, నరాల పనితీరు, జీవక్రియ రేటును పెంచడానికి జింక్ ఎక్కువగా ఉండే ఆహారాలను తినాలని చెబుతున్నారు. థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తి, జీవక్రియకు జింక్ అవసరం. జింక్ మహిళల్లో హార్మోన్ల ఉత్పత్తి, సెల్యులార్ పెరుగుదల అవసరాలకు కూడా సహాయపడుతుందట. చిక్కుళ్లు జింక్ కు మంచి మూలం. వేరుశెనగ, కాయ ధాన్యాలు, బీన్స్ మొదలైన వాటిలో గర్భిణులకు రోజుకు సరిపడా జింక్ ఉంటుంది. కాబట్టి వీటిని గర్భిణులు ఖచ్చితంగా డైట్ లో చేర్చుకోవాలని చెబుతున్నారు. అలాగే బాదం జీడిపప్పు వంటివి కూడా ఆహారంలో తప్పకుండా చేర్చుకోవాలని చెబుతున్నారు. ఇవి కూడా మీ రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. అలాగే మీ బిడ్డ ఎదుగుదలకు సహాయపడతాయి. పొద్దుతిరుగుడు విత్తనాలు కూడా గర్భిణులకు ప్రయోజనకరంగా ఉంటాయి. పొద్దుతిరుగుడు విత్తనాల్లో జింక్ పుష్కలంగా ఉంటుంది. వీటిని కూడా గర్భిణులు తమ ఆహారంలో చేర్చొచ్చు. ఇవి తల్లీ, బిడ్డను ఆరోగ్యంగా ఉంచుతాయని చెబుతున్నారు. గర్భిణులు రోజుకు ఒక గుడ్డైనా ఖచ్చితంగా తినాలి. గుడ్లు పోషకాల భాండాగారం. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ సి, విటమిన్ డి, విటమిన్ ఇ లు ఉంటాయి. గుడ్లలో కాల్షియం, సోడియం, పొటాషియం, మెగ్నీషియం, ఇనుము కూడా పుష్కలంగా ఉంటాయి. ఒక పెద్ద గుడ్డులో 5 శాతం జింక్ ఉంటుంది. గర్భిణులు ఖచ్చితంగా తీసుకోవాల్సిన వాటిలో పాలు, పాల ఉత్పత్తులు కూడా ఉన్నాయి. జింక్ ఎక్కువగా ఉండే ఈ ఆహారాలను మీ ఆహారంలో చేర్చడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందట. అలాగే స్త్రీలు తప్పకుండా తినాల్సిన ఆహార పదార్థాలలో చికెన్ అలాగే బంగాళదుంప లు కూడా ఒక్కటి. వీటిలో జింకు పుష్కలంగా ఉంటుంది.

# మూడు పూటలు అన్నమే తింటున్నారా?



ప్రతిరోజూ అన్నం తినడం కామన్. చాలా మంది తినరు. కానీ ప్రతిసారి తినడం కూడా మంచిది కాదట. కొన్ని సందర్భాల్లో అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. కొంతమంది రోజుకు మూడు పూటలా అన్నం మాత్రమే తింటారు. టిఫిన్, చపాతీ వంటివి తీసుకోరు. నిజానికి అన్నం ఎక్కువగా తినడం కూడా హానీకరమేనట. 60 సంవత్సరాలు పైబడిన వారు అన్నం తినవద్దు. లైట్ తీసుకుంటే రకరకాల అనారోగ్య సమస్యలు వస్తాయట. ఇటీవలి అధ్యయనాల ప్రకారం, ఎక్కువగా అన్నం తినడం వల్ల కొంతమందిలో దీర్ఘకాలిక సమస్యలు వస్తున్నట్టు తేలిందట. మరి ఆ వ్యాధులు ఏంటో తెలుసుకుందామా?

ఊబకాయం: ఎక్కువ అన్నం తినడం కూడా మంచిది కాదు అంటున్నారు నిపుణులు. ఇలా తినడం వల్ల కూడా సమస్యలు ఎదుర్కోవాలి. అన్నం ఎక్కువ తీసుకోవడం వల్ల శరీరంలో కార్బోహైడ్రేట్స్ విపరీతంగా పెరుగుతాయి.

అలాగే శరీర బరువు పెరిగుతుంది. అంతేకాదు కొవ్వు శాతం రెట్టింపు అవుతుంది. ఇది ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు దారితీసే అవకాశం ఎక్కువ ఉంటుంది. మధుమేహం: అన్నంలో కార్బోహైడ్రేట్లు ఎక్కువ ఉంటాయి. అందుకే వీటిని ఎక్కువ సార్లు తీసుకోవద్దు. లేదంటే శరీరంలో బ్లడ్ షుగర్ లెవల్స్ పెరిగుతాయి. దీంతో డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. అలాగే ఇప్పటికే మధుమేహంతో బాధపడే వారికి రక్తంలో చక్కెర స్థాయి పెరిగుతుంది అంటున్నారు ఆరోగ్య నిపుణులు. జీర్ణ సమస్యలు: అన్నం ఎక్కువగా తింటున్నారా? మూడు పూటలు కూడా తింటున్నారా? అయితే మీకు జీర్ణ సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ఈ విషయం రీసెంట్ అధ్యయనాలు చెబుతున్నాయి. అజీర్ణం, గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందట. ఇప్పటికే అనేక రకాల పొట్ట సమస్యలతో బాధపడేవారు అన్నం తినకుండా ఉండటమే మంచిది.

# నిలబడి నీళ్లు తాగుతున్నారా?



నీరు అనేది ఈ ప్రపంచంలో ఉన్న ప్రతీ జీవికి ముఖ్యమే. నీరు లేకపోతే మనిషి అసలు జీవించలేడు. డైలీ నీరు తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుంది. నీరు తాగడం వల్ల బాడీ హైడ్రేట్ కాకుండా ఉంటుంది. అయితే చాలా మంది దాహం వేసినప్పుడు నీరు తాగుతుంటారు. మరికొందరు ఆరోగ్యానికి మంచిదని తాగుతుంటారు. అయితే సాధారణంగా నీరు ఎక్కువ మంది నిలబడి తాగుతారు. భోజనం చేసే సమయంలో మాత్రమే కూర్చోని తాగుతారు. కానీ రోజులో ఎక్కువ శాతం నిలబడి మాత్రమే తాగుతుంటారు. అయితే నిలబడి నీళ్లు తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీళ్లు నిలబడి తాగడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుందని నిపుణులు అంటున్నారు. అసలు నిలబడి తాగడం వల్ల వచ్చే సమస్యలు ఏంటి? దీని నుంచి విముక్తి చెందడం ఎలాగో మరి ఈ స్టోరీలో తెలుసుకుందాం.నీరు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అయితే నీరు కూర్చోని మాత్రమే తాగాలిని నిపుణులు సూచిస్తున్నారు. చాలా మంది నిలబడి నీరు తాగుతుంటారు. ఇలా తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ దెబ్బతింటుందని నిపుణులు అంటున్నారు. నిలబడి నీళ్లు తాగడం వల్ల ఎసిడిటీ, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే కిడ్నీ సమస్యలు కూడా వస్తాయని నిపుణులు అంటున్నారు. కాబట్టి నీళ్లు ఎప్పుడూ కూడా నిల్చోని తాగవద్దు. కూర్చోని మాత్రమే నీళ్లు తాగడం అలవాటు చేసుకోండి. ఇలా తాగడం వల్లే ఆరోగ్యానికి ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. నిలబడి నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఆమ్లాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి ఆరోగ్యానికి అంత మంచివి కావు. వీటి వల్ల దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడతారు. కాబట్టి ఎప్పుడూ కూడా నిలబడి కాకుండా కూర్చోని మాత్రమే నీళ్లు తాగడం అలవాటు చేసుకోండి. బాడీ హైడ్రేట్‌గా, ఆరోగ్యంగా ఉండాలంటే వాటర్ ఎక్కువగా తాగాలి. నీరు తాగడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉంటారు. నీరు తాగడం వల్ల చర్మం కూడా కాంతివంతంగా ఉంటుంది.

# టీ చేసేటప్పుడు ఈ మిస్టేక్స్ చేస్తున్నారా!



ఉదయం లేచిన వెంటనే టీ తాగకపోతే కొందరికి అసలు రోజూ కూడా గడవదు. సాధారణంగా ఎవరికైనా సూర్యోదయంతో డే స్టార్ట్ అయితే.. కొందరికి మాత్రం టీతోనే స్టార్ట్ అవుతుంది. టీ ప్రేమికులు రోజులో ఎన్నిసార్లు టీ తాగుతారో అసలు లెక్క ఉండదు. సమయం సందర్భం లేకుండా టీ, కాఫీలు తాగుతుంటారు. అయితే ఈ టీలు ఎక్కువగా తాగడం వల్ల అనారోగ్య సమస్యల బారిన పడతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. టీ, కాఫీల్లో ఉండే కెఫిన్ ఆరోగ్యానికి అంత మంచిది కాదు. ఎక్కువగా టీ, కాఫీ తాగడం వల్ల నిద్రలేమి వంటి సమస్యలు వస్తాయి. అయితే టీ చేసే సమయంలో కొందరు తెలియక కొన్ని తప్పులు చేస్తుంటారు. దీనివల్ల లేని పోని అనారోగ్య సమస్యలను కోరి తెచ్చుకుంటారు. టీ అనేది లిమిట్‌గా తాగితేనే ఆరోగ్యానికి మంచిది. కానీ అధికంగా తాగడం వల్ల తప్పకుండా సమస్యలను ఎదుర్కొంటారు. అయితే టీ చేసేటప్పుడు కొన్ని తప్పులు చేయకూడదు. ఇలాంటివి చేయడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. మరి టీ చేసేటప్పుడు చేయకూడని ఆ తప్పులేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం. సాధారణంగా టీ అంటే చాలా మందికి ఇష్టం ఉంటుంది. ఎక్కువగా ఈ టీని తాగుతుంటారు. అయితే టీని పాలు, చక్కెర, టీ పొడి, అల్లం, నీరు వంటివి వేసి చేస్తుంటారు. అయితే ఇలా అన్ని ఒకసారి కలిపి పెట్టకూడదని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే ఇలా ఒకసారి కలిపి మరిగించడం వల్ల టీ టేస్టీగా ఉండటంతో పాటు ఆరోగ్యానికి కూడా అంత మంచిది కాదట. ముందుగా పాలు, నీరు మరిగించిన తర్వాత అల్లం వేసి మరిగించాలట. అల్లాన్ని ఎక్కువగా సమయం మరిగించకూడదట.

టీ టేస్ట్‌గా రావాలని కొందరు ఎక్కువ సమయం మరిగిస్తారు. ఇలా టీని ఎక్కువ సమయం మరిగిస్తే అనారోగ్య సమస్యల బారిన పడతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి టీ చేసేటప్పుడు ఎప్పుడూ కూడా ఈ మిస్టేక్ చేయవద్దు. తలనొప్పి, టెన్షన్‌గా ఉన్న సమయాల్లో టీ బాగా ఉపయోగపడుతుంది. అయితే టీ ఎక్కువగా తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు.

రోజులో ఒకటి నుంచి రెండు సార్లు టీ తాగవచ్చు. కానీ మరీ ఎక్కువ సార్లు తాగడం వల్ల అనారోగ్య సమస్యల బారిన పడతారు.

# వాయు కాలుష్యం ఎంత ప్రమాదమో?



ప్రస్తుతం ఉండే జీవనశైలి పూర్తిగా మారిపోయింది. మనుషులు జీవనశైలిలో మార్పులు రావడంతో పాటు వాతావరణంలో కూడా మార్పులు వచ్చాయి. ఈ వాతావరణంలోని మార్పుల వల్ల చాలా మంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. మనుషులు చేసే పనుల వల్ల వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. ఎక్కువగా ప్లాస్టిక్ వాడటం, వ్యర్థాలు, హానికర రసాయనాల వల్ల వాతావరణం మొత్తం కాలుష్యం అవుతుంది. ముఖ్యంగా వాహనాల వల్ల కాలుష్యం ఎక్కువ అవుతుంది. ఇప్పటికే ఢిల్లీలో వాయు కాలుష్య నాణ్యత తగ్గిపోతుంది. స్కూళ్లకు సెలవులు ఇవ్వడం, మాస్క్ పెట్టుకోవడం వంటి రూల్స్ తెచ్చారు. పగటి సమయంలో అసలు దారి కూడా కనిపించడం లేదు. వాతావరణంలో వాయు కాలుష్యం పెరిగిపోవడంతో చాలా మంది చిన్న వయస్సు నుంచే అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రమాదకరమైన వ్యాధులు బారిన పడి దీర్ఘకాలికంగా సమస్యల బారిన పడుతున్నారు. అయితే వాయు కాలుష్యం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తాయి? తగ్గించుకోవడానికి ఎలాంటి చిట్కాలు పాటించాలో చూద్దాం. వాయు కాలుష్యం వల్ల ఎక్కువగా ఊపిరితిత్తుల సమస్యలు వస్తాయి. కాలుష్యాన్ని ఎక్కువగా పీల్చుకోవడం వల్ల ఊపిరితిత్తులు తొందరగా దెబ్బతింటాయి. అలాగే గుండె ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. ఈ వాయు కాలుష్యం వల్ల చిన్న వయస్సు నుంచే గుండె పోటు ప్రమాదాల బారిన పడతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాహనాల నుంచి వచ్చే గాలి శరీరంలోని ఊపిరితిత్తులకి ప్రవేశిస్తుంది. ఆ తర్వాత రక్తప్రవాహంలోకి ప్రవేశించి, గుండెపోటు లేదా స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ వాయు కాలుష్యం వల్ల కొరోనరీ హార్ట్ డిసీజ్ బారిన పడిన వారి సంఖ్య పెరుగుతోంది. రక్తనాళాల్లో నానోపార్టికల్స్ పేరుకుపోయి మరింత తీవ్రమవుతాయని పరిశోధకులు చెబుతున్నారు.

ఈ వాయు కాలుష్యం కారణంగా భారతదేశంలో ప్రతి ఏటా 6 లక్షల మందికి పైగా మరణిస్తున్నారు. కలుషితమైన గాలిని పీల్చడం వల్ల రక్తపోటు కూడా అధికం అవుతుందట. అలాగే శ్వాసకోశ సంబంధిత సమస్యల బారిన కూడా పడతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాయు కాలుష్యం ఉంటే ఎక్కువగా బయటకు వెళ్లవద్దు. అవసరమైన సమయాల్లోనే వెళ్లడం మంచిది. అలాగే ఇంట్లో చెట్లు నాటడం, బయట కూడా నాటడం వంటివి చేయాలి. వ్యాయామం చేయడం వంటివి కూడా చేయాలి. బయటకు ఎక్కడికి వెళ్లిన కూడా తప్పకుండా మాస్క్ ధరించాలి.

# బీపీ ఉన్నవారు పింక్ సాల్ట్ తినవచ్చా?



వండిన వంటలు టేస్టీగా ఉండాలంటే తప్పకుండా ఉప్పు ఉండాలి. ఉప్పు లేకపోతే అసలు ఏ వంటలు కూడా తినాలని ఉండదు. వంటల్లో ఈ ఉప్పు ఎక్కువైనా ప్రమాదమే? తక్కువైనా కూడా ప్రమాదమే. కూరల్లో ఉప్పు అనేది సరిగ్గా లేకపోతే అసలు వంటలకు టేస్ట్ కూడా ఉండదు. అయితే ఉప్పు కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ బీపీ ఎక్కువగా ఉన్నవారు ఉప్పును తక్కువగా తీసుకోవాలి. పూర్తిగా కూడా ఉప్పు తీసుకోకపోతే లో బీపీ కూడా వస్తుంది. అయితే పూర్వకాలంలో దంపుడు ఉప్పును వాడేవారు. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ ఈ రోజుల్లో చాలా మంది సాల్ట్‌ను వాడుతున్నారు. మార్కెట్లో దొరికే సాల్ట్‌లో ఎన్నో హానికర రసాయనాలను కలిపి తయారు చేస్తున్నారు. వీటివల్ల కూరలు టేస్టీగా లేకపోవడంతో పాటు అనారోగ్య సమస్యలను కూడా తెచ్చిపెడుతోంది. అయితే ఈ రోజుల్లో కొందరు ఆరోగ్యంగా ఉండాలని పింక్ సాల్ట్‌ను వాడుతున్నారు. ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుందని అందరూ భావిస్తారు. అయితే బీపీ ఉన్నవారు ఉప్పు తక్కువగా తినాలని నిపుణులు సూచిస్తుంటారు. మరి బీపీ ఉన్నవారు పింక్ శాల్ట్ తినవచ్చా? తింటే ఏమవుతుందో ఈ స్టోరీలో తెలుసుకుందాం. బీపీ ఉన్నవారికి పింక్ సాల్ట్ బాగా ఉపయోగపడుతుందని, దీన్ని తినవచ్చని అందరూ అనుకుంటారు. కానీ ఇందులో కాస్త వైట్ సాల్ట్, రిఫైన్డ్ సాల్ట్, అయోడిన్ మిక్స్ చేస్తారు. ఇందులోని అయోడిన్ బీపీని పెంచుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బీపీ ఉన్నవారు రోజుకి 5 గ్రాముల కంటే ఎక్కువ సాల్ట్ తినకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇందులో సగం తినడం వారి ఆరోగ్యానికి మంచిది. సోడియం ఎక్కువగా బాడీకి తీసుకోవడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. అయితే ఈ పింక్ సాల్ట్‌లో ఆర్సెనిక్, మెర్క్యూరీ, లీడ్ వంటివి కూడా ఉన్నాయి. ఇవి అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి వీటిని అధిక మోతాదులో అసలు తీసుకోకూడదట. అధికంగా ఉప్పు తీసుకోవడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. దీంతో గుండె పోటు ప్రమాదాలు, దీర్ఘకాలిక మూత్రపిండాల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా ఉప్పు తీసుకుంటే శరీరంలో కాల్షియం తగ్గిపోతుంది. దీంతో బోలు ఎముకల వ్యాధి, ఆర్థరైటిస్ వంటివి కూడా వచ్చే ప్రమాదం ఉంది.

# ఈ ఆకులను చెత్తలో పడేస్తున్నారా..



ఆకుకూరలు, దుంపలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటిని డైలీ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే మార్కెట్లో ఎన్నో రకాల ఆకుపచ్చ కూరగాయలు కనిపిస్తాయి.చాలా మంది ఎక్కువగా ముల్లంగిని కొంటుంటారు. ఈ దుంపలను తినడం వల్ల ఆరోగ్యానికి ప్రయోజనాలు చేకూరుతాయని భావిస్తారు. అయితే కొందరు ఈ దుంపలకు ఆకులు కూడా ఉంటాయి. వీటిని కొందరు పడేసి, కేవలం ముల్లంగిని మాత్రమే తింటారు. ఇందులోని ఉండే పోషకాల గురించి తెలియక చాలా మంది చెత్తలో పడేస్తారు. కానీ ఈ ఆకుల వల్ల కొన్ని అనారోగ్య సమస్యల నుంచి విముక్తి పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. మిగతా ఆకుకూరలు ఎలా ఆరోగ్యానికి మేలు చేస్తాయో.. ఇవి కూడా అలాగే ఎలాంటి అనారోగ్య సమస్యల బారిన పడకుండా చేస్తుంది. ఈ ముల్లంగిలోనే కాకుండా ఆకుల్లో కూడా ఎన్నో ప్రొటీన్లు ఉన్నాయి. ఇవి శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి బాగా ఉపయోగపడతాయి. మరి ఈ ముల్లంగి ఆకులను ఎలా వండుకుని తింటే ఆరోగ్యానికి మంచిది? అనే పూర్తి వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం. ముల్లంగిలోనే కాకుండా వాటి ఆకుల్లో కూడా పీచు, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ, సి, బి9, సోడియం, మెగ్నీషియం, క్లోరిన్, కార్బోహైడ్రేట్లు వంటివి పుష్కలంగా ఉన్నాయి. ఈ ఆకులను పడేయకుండా వాడటం వల్ల పైల్స్, హై బ్లడ్ షుగర్, గుండె జబ్బులు, మధుమేహంతో పాటు అనేక దీర్ఘకాలిక వ్యాధుల నుంచి కూడా విముక్తి పొందవచ్చు. ముల్లంగి కంటే వాటి ఆకుల్లోనే పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా కాపాడుతుంది.

పైల్స్ సమస్య ఉన్నవారు ఆ ఆకులను తినడం వల్ల సమస్య క్లియర్ అవుతుంది. అలాగే కడుపు ఉబ్బరం, మంట, గ్యాస్ట్రిక్ వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. ముల్లంగి ఆకుల్లో కేలరీలు తక్కువగా పీచుపదార్థాలు ఎక్కువగా ఉంటాయి. అలాగే ఇందులో విటమిన్ సి, బీటా కెరోటిన్ వంటివి కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరకుండా కాపాడుతుంది.

# తేనె, వెల్లుల్లి కలిపి తినవచ్చా?



తేనె, వెల్లుల్లి రెండు కూడా ఆరోగ్యానికి మంచివే. రోజూ వీటిని తినడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. ఎక్కువగా వాకింగ్, రన్నింగ్‌కి వెళ్లేవారు వాటర్‌తో కలిపి తేనేను తీసుకుంటారు.వెల్లీని వంటల్లో ఎక్కువగా వాడుతుంటారు. ఈ వెల్లుల్లి లేకపోతే కొన్ని వంటల్లో టేస్ట్ కూడా రావు. ఈ రెండింటిలో కూడా పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో యాంటీ బాక్టీరియల్, యాంటీ మైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. ఇవి గాయాలను తగ్గించడంలో ప్రధాన పాత్ర వహిస్తుంది. అయితే వీటిని వేర్వేరుగా తినడం వల్ల శరీరానికి చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మరి ఈ రెండింటిని కలిపి తింటే శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయా? లేకపోతే అనారోగ్య సమస్యల బారిన పడతారా? అనే విషయాలు చాలా మందికి సందేహం ఉంది. ఇంతకీ తేనె, వెల్లుల్లి కలిపి తినవచ్చా? తింటే ఏమవుతుంది?

దీనివల్ల శరీరానికి కలిగే ప్రయోజనాలు ఏంటో పూర్తి వివరాల్లో తెలుసుకుందాం. రాత్రిపూట తేనెలో నానబెట్టిన వెల్లుల్లిని ఉదయం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీన్ని డైలీ తినడం వల్ల తక్షణమే శరీరానికి శక్తి లభిస్తుంది. శరీరానికి ఇది యాంటీబయాటిక్‌లా పనిచేస్తుంది. అన్ని రకాల అనారోగ్య సమస్యల నుంచి విముక్తి కలిగించడంలో బాగా ఉపయోగపడుతుంది. అలాగే ఏవైనా ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్నట్లయితే డైలీ తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదే. సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి విముక్తి చెందడానికి తేనె, వెల్లుల్లి బాగా ఉపయోగపడుతాయి. దీర్ఘకాలికంగా దగ్గుతో ఇబ్బంది పడుతున్నట్లయితే వీటిని తింటే తొందరగా ఉపశమనం పొందుతారు. ఈ రెండింటిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు గొంతు నొప్పి, మంటను తగ్గించడంలో బాగా సహాయపడతాయి.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA
State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794